
ప్రజాశక్తి

శనివారం 13 ఏప్రిల్ 2024 | 8 పేజీలు

తిరుపతి | చిత్తూరు





ఇంటర్‌లో... తిరుపతి 7వ స్థానం చిత్తూరు చివర...



తిరుపతి ఎన్ఆర్ఐ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో సీనియర్, జూనియర్ ఇంటర్ రెండిట్లోనూ తిరుపతి జిల్లా ఏడో స్థానంలో నిలిచింది. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 25,990 మంది హాజరుకాగా 81 శాతంతో 21,062 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 29,915 మంది విద్యార్థులు హజరుకాగా 70శాతంతో 20,919 మంది విద్యార్దులు ఉత్తీర్ణ సాధించారు. ఇంటర్మీయట్ ఫలితాలు సందర్భంగా ఆర్ఐవో ప్రబాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో పలు కళాశాలలో ఉత్తీర్ణత శాతాన్ని వెల్లడించారు. ఎపిఆర్‌జెసి కళాశాలలో ప్రథమ సంవత్సరం వందశాతం, ద్వితీయ సంవత్వసరం 97.14 శాతం, ఎయిడెడ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 99.11శాతం, ద్వితీయ సంవత్సరం 98.92 శాతం, ఎపిఎస్‌డబ్ల్యుఆర్‌లో ప్రథమ 98.65, ద్వితీయ 99.32 శాతం, ఎపిటిడబ్ల్యుఆర్‌లో ప్రథమ 90.81, ద్వితీయ94.27 శాతం, బిసి రెసిడెన్సీల్‌లో ప్రథమ 98.36, ద్వితీయ వందశాతం, ప్రభుత్వ కళాశాలల్లో ప్రథమం 93.43, ద్వితీయ 95.35 శాతం, హెచ్ఎస్ ప్లస్‌లో ప్రథమం 95.35, ద్వితీయ 92.52శాతం, ఇన్‌సెంటీవ్స్‌లో ప్రథమం 96.25, ద్వితీయం 96.51 శాతం, కెజిబివిలో ప్రథమం 97.69, ద్వితీయంలో93.97 శాతం, ఎపిఎంఎస్‌లో ప్రథమం 98.88, ద్వితీయంలో99.30 శాతం, ప్రయివేట్ ఆన్‌ఎయిడెడ్‌లో ప్రథమం 98.63, ద్వితీయం 98.23 శాతం, ప్రయివేట్ కాంపోజిటివ్‌లో ప్రథమం 96.97, ద్వితీయ సంవత్సరంలో 95.60శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఇంటర్ ప్రథమంలో 69.90శాతం, ద్వితీయ సంవత్సరంలో 81 శాతం, ఒకేషనల్ కోర్సులో ప్రథమ సంవత్సరం 54.80శాతం, ద్వితీయ సంవత్సరంలో 67.70శాతం మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

చిత్తూరు లాస్ట్

రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో చిత్తూరు జిల్లా అతి తక్కువ ఉత్తీర్ణతాశాతంతో చివరి స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాలలోను 25వ స్థానం, చివర నుంచి రెండో స్థానంలో నిలవడం గమనార్హం. చిత్తూరు జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 13,224 మంది విద్యార్థులు హాజరు కాగా 6566 మంది విద్యార్థులు 50శాతం తో రాష్ట్రవ్యాప్తంగా 25వ స్థానంలో అట్టడుగు నుంచి రెండో స్థానంలో నిలిచారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 10,882 మంది విద్యార్థులు పరీక్షలు కు హాజరు కాగా 63 శాతం తో 6817 ఉత్తీర్ణత సాధించి రాష్ట్రవ్యాప్తంగా చివరి స్థానంలో నిలిచారు.

ఫెయిలయ్యామని ఇద్దరు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి -శాంతిపురం, రామకుప్పం (చిత్తూరు జిల్లా)

ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ కావడంతో మనస్తాపం చెంది ఇంటర్ విద్యార్థినులు ఇద్దరు వేర్వేరు ప్రాంతాల్లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. చిత్తూరు జిల్లా శాంతిపురంలో గాయత్రి, రామకుప్పంలో మిత్ర పురుగుల మందు తాగారు. వీరురువురూ కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారు. రాళ్లబూదుగూరు ఎస్ఐ సుమంత్ కథనం మేరకు...

శాంతిపురం మండల పరిధిలోని మఠం గ్రామానికి చెందిన ధనంజయ కుమార్తె గంగోత్రి (16) శాంతిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం నర్సింగ్ ఒకేషనల్ కోర్సు చదువుతోంది. ఇటీవల జరిగిన మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో పాస్ అవలేదని మనస్తాపంతో హైడ్రోజన్ పెరాక్సైడ్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబీకులు వెంటనే కుప్పం పిఇఎస్ మెడికల్ కళాశాలకు తరలించారు. ఎటువంటి ప్రాణ హాని లేదని వైద్యులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రామకుప్పంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికుల కథనం మేరకు...మండలంలోని సింగసముద్రం గ్రామానికి చెందిన ప్రభావతి, కష్ణమూర్తి దంపతుల కుమార్తె మిత్ర(17) తిరుపతిలో పద్మావతి కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. శుక్రవారం ఇంటర్మీడియట్ ఫలితాలు రావడంతో ఉత్తీర్ణత సాధించలేకపోవడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. స్థానికులు గమనించి విద్యార్థిని హుటాహుటిన కుప్పం పి ఈ ఎస్ ఆసుపత్రికి 108 ద్వారా తరలించారు.



14వ తేదీ డెడ్‌లైన్

ఆఖరి అవకాశం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

భావి భారత పౌరులుగా దేశ సమగ్ర అభివద్ధిని నిలబెట్టే నాయకుడిని చట్టసభలకు పంపే ప్రజలకు ఉన్న ఒకే ఒక్క ఆయుధం ఓటు హక్కు. ప్రజల జీవితాలను అభివద్ధి బాటలో నడపాలన్నా... దేశ ఆర్థిక పురోగతి చెందాలన్నా మచ్చలేని నాయకుడు, దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం తన స్వీయ ఆలోచనలతో తపించే సామాన్యుడిని చట్టసభలకు పంపిస్తే ప్రజల జీవితాలు మెరుగుపడతాయి. ప్రస్తుతం దేశంలో కుల మత రాజకీయాలతో రాజకీయ పార్టీలు అధికారం కోసం తహతహలాడే నేపథ్యంలో ప్రజలు మరింత చైతన్యవంతులై బూటకపు వాగ్దానాలు చేసేవారిని నిశితంగా గమనిస్తూ... ప్రజల భవితవ్యాన్ని నిరంతరం గుర్తించి, వారి అభివద్ధికి పాటుపడే వారిని మాత్రమే చట్టసభలకు పంపాల్సిన ఆవశ్యకత ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఏప్రిల్ 14 వరకు మాత్రమే ఓటు నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించింది. యువ ఓటర్లు దేశ భవిష్యత్తులో తమ నైతిక



బాధ్యతను వహిస్తూ ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంది.

షెడ్యూల్ విడుదలైనా....

సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఏప్రిల్ 18న నోటిఫికేషన్ రానుంది. అటు తరువాత నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ, తుది ఎంపికలు జరగనున్నాయి. మే 13న పోలింగ్ జరగడానికి జిల్లా యంత్రాంగం సమాయత్తం అవుతోంది. ఇప్పటికే పలు రాజకీయ పార్టీల అభ్యర్థులు తమవంతుగా ప్రచారాల్లో నిమగ్నమైపోయారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడానికి జిల్లా యంత్రాంగం వివిధ విభాగ అధికారులతో సమావేశాలు నిర్వహిస్తూ తలమునకలయ్యింది. ఈ నేపథ్యంలో తేదీ అయితే ప్రకటించారే గాని యువతలో ఓటు నమోదుకు తీసుకోవలసిన అవగాహన కార్యక్రమాలను అధికారులు క్రియాశీలకంగా నడిపించారా అన్న సందేహాలు ఉన్నాయి. జన గణన పరిశీలిస్తే ఇంకను ఓటు నమోదు చేసుకోవలసిన యువత ఉన్నారని తెలుస్తోంది. నవభారత నిర్మాణానికి సారథులుగా చెప్పబడే యువతకు సరైన అవగాహన కల్పిస్తూ ఓటు నమోదు చేయిస్తే పోలింగ్ శాతాన్ని పెంచే అవకాశం ఎన్నికల కమిషన్ కు ఏర్పడేది. 14వ తేదీ వరకు వచ్చే దరఖాస్తులు మాత్రమే పరిశీలించి ఓటు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఇప్పటికే ప్రకటించారు.

నేటికి...తిరుపతి జిల్లా పరిధిలోని గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి, చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల పరిధిలో మొత్తం ఓటర్లు 18,03,211

2లో

తిరుపతిలో జనసేనాని పవన్

- టిడిపి, జనసేన శ్రేణులతో మంతనాలు
- సీరియస్ వార్నింగ్ ఇచ్చేందుకేనన్న చర్చ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరపతి అసెంబ్లీ నియోజకవర్గ జనసేన కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపు కోసం ఎట్టకేలకు జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగారు. అధికార పార్టీ ప్రస్తుత చిత్తూరు ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఆరణి శ్రీనివాసులును తిరపతి జనసేన అభ్యర్థిగా ప్రకటించిన విషయం విదితమే. అప్పటి నుంచి అటు టిడిపి ఇటు జనసేన పార్టీ స్థానిక నాయకుల్లో అసంతప్తి నెలకొంది. ఒక దశలో పార్టీ అధినాయకులపై తీవ్రస్థాయిలో అసంతప్తి నేతలు ధ్వజమెత్తారు. ముఖ్యంగా తిరుపతి మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ మీడియా ముందు తన సంతప్తిని వెళ్లగక్కుతో కన్నీటి పర్యంతమయ్యారు. అప్పటి నుంచి ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉన్నారు. జనసేన పార్టీలో పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు కిరణ్ రాయల్ మొదట్నుంచి ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంటూ, పవన్ కళ్యాణ్ స్వయంగా ఆదేశిస్తే తప్ప తాను ఏమి చేయనని భీష్మించుకుని కూర్చున్నారు. ఓ పక్క ఎన్నికల సమయం దగ్గర పడుతుండడం, మరోపక్క అసంతప్తి నేతలు పట్టు వీడకపోవడంతో విధి లేని పరిస్థితుల్లో జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ నే స్వయంగా

2లో



పవన్‌కల్యాణ్‌కు స్వాగతం పలుకుతున్న సుగుణమ్మ

(మొదటి పేజీ తరువాయి)

ఆఖరి అవకాశం

మందిగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందులో పురుషులు 8,78,708, స్త్రీలు 9,24,321, ట్రాన్స్ జెండర్ 182 మంది ఓటు హక్కు పొందినట్టుగా కలెక్టర్ వివరించారు. జనాభా నిష్పత్తితో పోలిస్తే ఇంజనీరింగ్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో, గ్రామీణ ప్రాంతాలలో యువ ఓటర్లకు అవగాహన కల్పించడానికి తూతూ మంత్రంగా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. పూర్తిస్థాయి పోలింగ్ శాతాన్ని నమోదు చేయాలన్నా ఓటరు నమోదు అనేది చాలా కీలకమైనది. జిల్లా యంత్రాంగం దొంగ ఓట్లు పరిశీలన, జాబితా నుండి తొలగింపులు, ఎన్నికల ప్రక్రియ పనులకు పరిమితమైనట్టుగా విమర్శలు ఉన్నాయి.

ఓటు నమోదు అయిన వారు....

ఇప్పటికే ఓటు హక్కు కలిగి ఉన్నవారు తమ ఓటు ఏ పోలింగ్ బూత్ లో ఉందో సరిచూసుకోవాలి. ఏమరుపాటుగా ఉంటే వారి ఓటు హక్కు కోల్పోవాల్సిన పరిస్థితులు తిరుపతి జిల్లా పరిధిలో నెలకొన్నాయి. పోలింగ్ కేంద్రాల పెంపులో 2019లో వినియోగించుకున్న ఓటు హక్కు తిరిగి అదే కేంద్రంలో వస్తుందనుకోవడం పొరపాటు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి తమ ఓటు ఉందో లేదో సరిచూసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఒకవేళ ఓటు లేదని తెలిస్తే ఫారం-6 ద్వారా ఏప్రిల్ 14 లోపు నమోదు చేసుకునే అవకాశం ఉంది. చిరునామా మార్చుకోవాలంటే ఫారం-8ని వినియోగించుకోవాలి. ఓటర్ హెల్ప్ లైన్ యాప్ల ద్వారా ఫారం-6 దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని అధికారులు కల్పించారు. ఇప్పటికే ఎన్నికల సంఘం రాష్ట్రంలోని ఓటర్ల తుది జాబితా(స్పెషల్ సమ్మరీ రివిజన్, ఎస్ఎస్ఆర్)ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందజేసింది. దీనిపై తిరుపతి జిల్లా కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫోన్ నెంబర్లను అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. 0866-2236007, 07382700200, 07382700300 నంబర్లకు ఫోన్ చేసి ఓటు వివరాలను తెలుసుకునే అవకాశాన్ని జిల్లా అధికారులు కల్పించారు.

తిరుపతిలో జనసేనాని పవన్

రంగంలోకి దిగారు. తిరుపతి పంచాయతీని సెట్ చేస్తానని ఆగ మేఘాల మీద విజయవాడ నుంచి తిరుపతిలో వాలారు. పవన్ కళ్యాణ్ తిరుపతికి వస్తారనే విషయం ఆ పార్టీ నేతలకు శుక్రవారం మధ్యాహ్నం వరకు ఎలాంటి సమాచారం లేదు. ఎట్టకేలకు పవన్ కళ్యాణ్ వస్తారన్న విషయం కన్ఫర్మ్ అయింది. అయినా అంత అయోమయమే ఎప్పుడొస్తాడు ఎక్కడకి వస్తారు ఎవరితో మాట్లాడతారు అనేదంతా సస్పెన్స్ గానే పెట్టారు. మొదటగా సాయంత్రం 6:00కి ప్రముఖ సీనియర్ నిర్మాత ఎన్వీ ప్రసాద్ ఇంట్లో సమావేశం నిర్వహించినట్లు పార్టీ నాయకులు సమాచారం అందింది. రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న పవన్ కళ్యాణ్, అటు నుంచి నేరుగా తిరుచానూరు సమీపంలోని గ్రాండ్ రిడ్జి హోటల్కు చేరుకున్నారు. రాత్రి 8 గంటల నుంచి పది గంటల వరకు టిడిపి నాయకులతో చర్చలు నిర్వహించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చొరవ, సూచనతో సమావేశానికి హాజరైన 28 మంది టిడిపి సీనియర్ నాయకులు జనసేన పార్టీకి సహకరిస్తామని పవన్ కళ్యాణ్ కు హామీ ఇచ్చారు. రాత్రి 10 గంటలకు జనసేన పార్టీ నాయకులకు పవన్ కళ్యాణ్ నుంచి పిలుపు రావడంతో చర్చలకు వెళ్లారు. రాత్రి పది అవుతున్న జాతీయ పార్టీ అయిన తమను కనీసం చర్చలకూ పిలవలేదని పవన్ కళ్యాణ్ పై స్థానిక బిజెపి నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ విడుదల చేసిన బ్రాండెడ్ హోటల్ నుంచి ఆవేశంతో వెనుతిరిగారు. అప్పటికే అక్కడకు చేరుకున్న మీడియా బిజెపి నాయకులను ఏమి జరిగిందని ప్రశ్నించడంతో, ఏమీ లేదు భోజనం చేసుకుని వస్తామని చెప్పి వెళ్లిపోయారు. పవన్ కళ్యాణ్ మాటతో అందరూ గ్రూపు రాజకీయాలకు స్వస్తి చెప్పి ఆరణి విజయానికి కృషి చేస్తారా లేదా అన్నది వేచి చూడాల్సిందే. శుక్రవారం అర్ధరాత్రి అవుతున్నా జనసేనానితో చర్చలు కొనసాగాయి. ఏదిఏమైనా కిరణ్‌రాయల్ కలిసొస్తారా లేదా, సుగుణమ్మ పరిస్థితి ఏంటి? జనసేన తీర్థం పుచ్చుకుంటారని చర్చ నడిచిన పొలకల మల్లికార్జున్ ఏం చేయనున్నారు? అనేది వేచి చూడాల్సిందే.

ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి : కలెక్టర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

మొదటి విడత ఈవిఎం, వివిప్యాట్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్దేశిత వెబ్సైట్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీగా పూర్తి అయిందని కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఈ.యమ్.ఎస్ 2.ఓ నిర్దేశిత వెబ్సైట్లో మొదటి విడత ఈవిఎం ర్యాండమైజేషన్ ప్రక్రియ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టి పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ వారు ఏప్రిల్ 12వ తేదీన ఈవీఎంల బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఈవీఎంలు, వివిప్యాట్స్ ల ర్యాండమైజేషన్ కోసం సాఫ్ట్ వేర్ ను అభివద్ధి చేయడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డిఈఓ లాగిన్ నుంచి ఆన్ లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ను చేపట్టామన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ అసెంబ్లీ కి సంబంధించిన ఏడు నియోజకవర్గాలకు, తిరుపతి పార్లమెంటు నియోజక వర్గానికి సంబంధించిన కంట్రోల్ యూనిట్స్, బ్యాలెట్ యూనిట్స్, వివి పాట్ లు సాఫ్ట్ వేర్ నందు ఆన్లైన్ ద్వారా చేపట్టి పూర్తి చేశామన్నారు. ఈవీఎం, వివిప్యాట్స్ యంత్రాలు తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఉంటుందని, సెక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట పోలీస్ బందోబస్తుతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎం, వివిప్యాట్స్ యంత్రాలను పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పెంచల కిషోర్, ఈఆర్ఓలు అదితి సింగ్, నిషాంత్ రెడ్డి, చంద్రముని, కిరణ్ కుమార్, రామ్మోహన్, నరసింహులు, టిడిపి నుండి మనోహరాచారి, వైఎస్ఆర్సిపి చంద్ర శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రవి పాల్గొన్నారు.

అట్టహాసంగా 'కాప్' మూవీ ట్రైలర్ విడుదల

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)




మంచి యాక్షన్ చిత్రాలను రూపొందించిన డైరెక్టర్ సోముసుందరం తన ఖాతాలో కొత్త కోణంలో నిర్మించే సినిమాను రూపొందిస్తున్నారు. శత్రుపురం, మన్యం రాజు చిత్రాలు ప్రేక్షకుల ఆదరణను పొందాయి. ఎన్నికల హడావిడి ముగియగానే సమాజానికి " కాప్ " సందేశం ద్వారా అందించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ లాంచ్ శుక్రవారం తిరుపతి కరకంబాడీ మార్గంలోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో అట్టహాసంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రముఖ నటుడు రవిశంకర్ ప్రధాన పాత్ర పోషిస్తున్న కాప్ సినిమాలో నిఖిల్, రాజశేఖర్, తేజ కథానాయకులుగా నటిస్తున్నారని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు. పొలిటికల్ సెటైర్స్‌తో పాటు కమర్షియల్ ఎంటర్‌ట్రైనర్‌గా సమాజానికి సందేశం ఇస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్వీసీఈలో చదివి అంచెలంచెలుగా ఎదిగి నేడు సినిమాను చిత్రీకరించే స్థాయికి మాధవన్ సురేష్ ఎదగడం గర్వంగా ఉందన్నారు. అలానే ఈ చిత్రంలో నటించిన నితిన్ తమ కళాశాల విద్యార్థి కావడం సంతోషంగా ఉందన్నారు. కాప్ ట్రైలర్ బాగుందని, తిరుపతిలో ఉన్న ఆర్టిస్టులకు అవకాశాలు కల్పిస్తూ చిత్రం తీయడం మంచి పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో నటులు హరీష్ రాయ్, క్రేన్ మనోహర్, జయచంద్ర, సంగీత దర్శకుడు మిలన్ జోషి, ఫైట్ మాస్టర్ సింగిల్, సహ నిర్మాత పుష్పలత, కెమెరా అల్లికట్టి పాల్గొన్నారు.

శ్రీవారి చెంత చిక్కిన నకిలీ ఐఎఎస్

రాష్ట్రంలో పలుచోట్ల క్రిమినల్ కేసులు

ప్రజాశక్తి -తిరుమల

శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం కోసం ప్రతిఒక్కరూ ఆసక్తి చూపుతారు. ఏడుకొండలవాడి దర్శనం కోసం భక్తులు ఎంత దూరం నుంచైనా వస్తుంటారు. అయితే స్వామివారి విఐపీ దర్శనం కోసం చాలామంది ప్రముఖుల నుంచి సిఫార్సు లేఖలూ తెచ్చుకుంటుంటారు. అయితే దర్శనం ముసుగులో కొందరు ఎంతకైనా తెగిస్తున్నారు. తాజాగా ఓ వ్యక్తి ఐఏఎస్ అధికారిగా నటిస్తూ పట్టుబడటం కలకలం రేపింది. ఐఏఎస్ అధికారిగా నటిస్తూ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వీఐపీ బ్రేక్ దర్శనం కోరిన వ్యక్తిని తిరుమల పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్న నరసింహారావు ఆలయంలోని వీఐపీ దర్శన సౌకర్యాల్లో నలుగురికి అనధికారికంగా ప్రవేశం కల్పించారు. అయితే నరసింహారావు వ్యవహరించిన తీరుపై తిరుమల తిరుపతి దేవస్థానం సిబ్బందికి అనుమానం వచ్చింది. దీంతో వారు టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. తనిఖీ చేయగా గుర్తింపు కార్డు నకిలీదని గుర్తించారు. ఫోర్జరీ, చీటింగ్ కింద రావుపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఈ ఘటనతో టీటీడీ అధికారులు అలర్ట్ అయ్యారు. గుంటూరు జిల్లా పటాభిపురానికి చెందిన నరసింహా మూర్తి పై తిరుమల 2టౌన్ పోలీసులు విచారణలో అతనితో బాటు మరో



ముగ్గురి ప్రమేయం ఉందని తేల్చారు.

విజయవాడ, గుంటూరు,పట్టాభి పురం, నల్లపాడు లో కూడా ఐ ఎ ఎస్ పేరుతో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసినట్లు తిరుమల 2టౌన్ సి ఐ సత్యనారాయణ విచారణలో తేలింది.ఆ కేసుల్లో కోర్టులో విచా రణలో ఉన్నాయి. నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. బాధితులు ఉంటే 2 టౌన్ సి ఐ సత్యనారాయణ ను కలిసి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.



బిజెపి తీరు గర్హనీయం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

దశాబ్దాల కాలంగా తిరుమలలో నివాసం ఉంటున్న వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదని, 2019 ఎన్నికల సమయంలో తిరుమల స్థానికుల అవస్థను ప్రత్యక్షంగా పరిశీలించిన భూమన కరుణాకర్ రెడ్డి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి దష్టికి, అసెంబ్లీలో ప్రస్తావించి తిరుమల స్థానికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించారని తిరుమల వైసిపి యువ నాయకులు శ్రీనివాసులు యాదవ్ స్పష్టం చేశారు. బిజెపి తీరు గర్హనీయమన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో తిరుపతి టిటిడి పరిపాలన భవనం వద్ద తిరుమలలోని స్థానికులు అందరూ సమస్యలను ఏకరువు పెడుతూ రోడ్డుపై నిరసన చేపట్టామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక దశాబ్దాల కాలంగా తిరుమల స్థానికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పరిష్కారాలు చూపారన్నారు. తిరుమలలోనూ సచివాలయ నిర్మాణానికి నాంది పలికారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విసురేష్, చిన్నముని, చందురాయల్ పాల్గొన్నారు.

22న ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కల్యాణం

ప్రజాశక్తి - క్యాంపస్

ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, జిల్లా ఎస్పి సిద్దార్థ కౌశల్‌తో కలసి శుక్రవారం ఈవో ఏర్పాట్లను పరిశీలించారు. పిఎసిలోని సమావేశ హాలులో ఈవో బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా, టీటీడీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఏప్రిల్ 22న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు జరిగే శ్రీ సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ, జిల్లా యంత్రాగంతో సమన్వయం చేసుకుని ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కల్యాణానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు విరివిగా అందేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ ఏడాది భక్తులకు కావాల్సిన అన్ని రకాల వసతులను శాశ్వత ప్రాతిపదికన నిర్మించినట్లు చెప్పారు. కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ ఏప్రిల్ 15వ తేదీ లోపు శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఎపిఎస్ ఆర్‌టిసి ద్వారా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ చంద్, ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ కుమార్, టీటీడీ సిఈ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - తిరుమల తిరుమల శ్రీవారిని శుక్రవారం ఉదయం అభిషేక సేవలో పలువురు ప్రముఖులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్ర మంత్రి చెల్లు బోయిన వేణు గోపాలకష్ణ, ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిల్ కుమార్ సింఘాల్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు... సంజయ్ కరోల్, చీఫ్ విప్ ప్రసాద్ రాజు, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు.

రేపు పుత్తూరులో షర్మిలమ్మ బస్సుయాత్ర

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలో అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఈనెల 14వ తేదీ సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న వైయస్ షర్మిల బహిరంగ సభను జయప్రదం చేయాలని పుత్తూరు రూరల్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కేశవులు కోరారు. పుత్తూరులో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి గృహంలో కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్, అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఈనెల 14వ తేదీ సాయంత్రం 6 గంటలకు పుత్తూరు కార్వేటినగరం రోడ్ లో కాపు వీధి జంక్షన్‌లో పిసిసి అధ్యక్షురాలు షర్మిల బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లోహిత రాజు, గోపి రాయల్, భాగ్యరాజ్, సుధాకర్, అంబేద్కర్ , ప్రకాష్ పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి -కోట : గూడూరు నియోజక వర్గ వైసీపీ అభ్యర్థి మేరిగ మురళిని గెలిపించాలని కోరుతూ వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి కోరారు. తన నివాసం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి మేరిగ మురళి విజయానికి అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. టిడిపి నాయకులు ముఖ్యమంత్రి పై చేస్తున్న విమర్శలను ప్రజలు నమ్మరన్నారు.

రామచంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి పట్టణంలోని దాసరివీధి, బజారు వీధి, శ్రీనివాస శెట్టి వీధి, భవానినగర్ లో 'మీతోనే మీ మోహిత్' కార్యక్రమాన్ని చెవిరెడ్డి లక్ష్మి శుక్రవారం నిర్వహించారు. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి యధావిధిగా కొనసాగాలంటే మోహిత్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని కొత్తపట్నం, గోవిందపల్లి, సిద్దవరం, కర్లపూడి గ్రామాల్లో వాకాడు సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమస్యాత్మకమైన పంచాయతీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఆర్‌పిఎఫ్ ప్రత్యేక పోలీసు బలగాలతో చైతన్యవంతం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోట ఎస్ఐ పి నాగబాబు, వాకాడు, చిట్టమూరు మండలాల ఎస్ఐలు, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

అపాచి బస్సును ఢీకొన్న లారీ


తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి -తడ: అపాచి కంపెనీకి చెందిన బస్సును ఓ లారీ ఢీకొన్న సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ముప్పు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. తడ మండలం లోని మాంబట్టు గ్రామ సమీపంలో జాతీయ రహదారి నుండి ఎపి ఐఐసి అపాచీకి వెళ్లే యు టర్న్ వద్ద దుగరాజ పట్నం నుండి అపాచీ కంపెనీకి వస్తున్న ఆ కంపెనీ బస్సును మహారాష్ట్ర నుండి చెన్నై కు వెళుతున్న గూడ్స్ లారీ వెనుక నుండి ఢీకొంది. ఈ సంఘటన చోటు చేసుకున్న సమయంలో బస్సులో 40 మంది కంపెనీ ఉద్యోగులు వున్నారు. ఎవరికి ఎలాంటి ముప్పు లేదని, స్వల్ప గాయాలు తగిలినట్లు తెలిపారు. కంపెనీ ఉద్యోగులు యధావిధిగా తమ పనులకు మరొక బస్సులో వెళ్లారు. సమాచారం అందుకున్న తడ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయం అందించారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసు కున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


అపాచి బస్సును ఢీకొన్న లారీ

అనారోగ్యంతో వైయస్సార్ క్రాంతిపథం అకౌంటెంట్ మృతి

ప్రజాశక్తి -సత్యవేడు: సత్యవేడు వైఎస్ఆర్ క్రాంతిపథం కార్యాలయంలో అకౌం టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న నందిని(32) గురువారం రాత్రి మృతి చెందారు. గత కొంత కాలంగా నందిని అనారోగ్యంతో బాధ పడుతోంది. ఈ నేపథ్యంలో శ్వాసకోశ సమస్యలు అధికం కావడం వల్ల రెండు రోజుల క్రితం చెన్నై ఆసుపత్రిలో చికిత్స తీసుకు న్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. అనుకోకుండా గురువారం రాత్రి శ్వాస తీసుకోవడంలో సమస్య ఏర్పడి ఊపిరాడక స్పృహ కోల్పోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటికే నందిని మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. వైయస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో గత దశాబ్ద కాలంగా అకౌంటెం టు, డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా ఆమె విశేష సేవలు అందిం చింది. మదనం బేడు గ్రామానికి చెందిన రాజశేఖర్ సతీమణి నందిని కుటుంబం ప్రస్తుతం సత్యవేడు పట్టణంలోని నివసిస్తున్నారు. నందిని మృతి పట్ల వైయస్సార్ కాంతి పథం ఏపిఎం స్వర్ణలత, కోఆర్డి నేటర్ పయని, పలువురు సంఘ మిత్రలు, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.


నందిని (ఫైల్‌ఫొటో)

ఎన్నికల నిర్వహణలో అలసత్వం వద్దు: తహశీల్దారు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: ఎన్నికల విధి నిర్వహణలో ఆలసత్వం పనికిరాదని మండల తహశీల్దారు మహమ్మద్ అలీ ఖాన్ పట్టావుడి తెలిపారు. ఆయన కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల జాబితాపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నిసార్లు ఎన్నికల నిర్వహణ విధులు నిర్వహించినప్పటికీ ప్రతిసారి కొత్తగానే ఉంటుం దని తెలిపారు. గ్రామాలలో గొడవలు సృష్టించే వారిని గుర్తించి పోలీసులకు బైండోవర్ చేయాలన్నారు, ఇప్పటికే పలువురిపై బైండోవర్ కేసులు బనాయించి అరెస్టులు చేశారని బిఎల్వోలు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద నియోజకవర్గం నంబర్, వీఆర్వో, ఆర్వో, ఎమ్మార్వో, ఫోన్ నంబర్లు పోలింగ్ కేంద్రాల వద్ద రాయించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు శుక్రవారం ఉదయం డాక్టర్ దివాకర్ మాధవి, లత ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత అభియాన్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దివాకర్ మాట్లాడుతూ గర్భవతులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అకౌంటు ఆధార్‌కార్డు, మొబైల్ నెంబరును తీసుకొని మాతృత్వ వందన ప్రధానమంత్రి యోజన పథకానికి పేర్లు నమోదు చేస్తామని తెలిపారు.

CHANGE OF NAME

I, Sharfuna w/o. A.Syed Basha (Old Name) Aged about 37 years, R/o. D.No.1-40, Fazulupeta, Bommaiah-garipalli(V),Rompicherla (M), Chittoor Dist., A.P., have changed my name to A.ABIDA(New Name)

In The Court of The Senior Civil Judge : Gudur
I.P.No. 12/2024

Nukala Sankar - Petitoner

Vs

1.Maddali Sivanageswara Rao,
2. Maddali Revathi,
3. Shaik Noor Ahmad,
4. Shanmukha Aqua feeds,
Kothagunta Village,
Chittamuru Mandal, Titupati District.
5. N. Madhavi, Wife of late **Bhaskar,**
6. Challagundla Murali,
7. Solleti Kalyani,
8. Kasetty Prakash,
9. Viswanadham Nagaraju,
10. Prasad,
11. Pallapu Ramanaiah,
12. Ramisetty Palguna Kumar,
13. Rachagallu Mallikumar,
14. Muthu,
15. Panabaka Sampath Kumar,
16. Kanakapalli Vasu Naidu,
17. Veerepalli Seshaiah,
18. Udatha Chandraiah,
19. Dosakayala Suresh
20. Duvvuru Sai Reddy,
21. Ramakrishna,
22. Ch. Padmanabham,
23. Ravva Rajyalakshmi - Respondents

జనరల్ నోటీసు

పై నెంబరు పిటిషనరు దివాలా తీసినందున ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో **I.P. No. 12/2024** ను దాఖలు చేసియున్నందున సదరు I.P. పై ఎవ్వరికైనను ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల **తేది: 06-5-2024** న వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది యావన్మందికి తెలియజేయడమైనది.

బొమిడి సంజీవయ్య, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనర్ తరపు అడ్వకేట్, గూడూరు.

వైద్య చికిత్సకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట మండలం ఎస్‌బిపురం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త వెంకటేష్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. వెంకటేష్ ను మంత్రి రోజా సోదరులు వైరాంప్రసాద్ రెడ్డి శుక్రవారం పరామర్శించి వైద్య చికిత్స నిమిత్తం రోజా ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అదే గ్రామానికి చెందిన గణేష్ వైద్యం ఖర్చుల కోసం 5వేల రూపాయలు ఆ ట్రస్ట్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో వడమాలపేట మండలం వైసిపి నాయకులు సురేష్ రాజు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఉచిత మెగా పశు వైద్యశిబిరం

ప్రజాశక్తి - రేణిగుంట : రేణిగుంట మండలంలోని చెంగారెడ్డిపల్లిలో శుక్రవారం నిర్వహించిన రాస్ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శుక్రవారం రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ద్వారా చెంగారెడ్డి పల్లె పరిసర గ్రామా ల లోని రైతులకు సంబంధించిన అన్ని పశు వులకు జీవాలకు రేణిగుంట ఏరియా వెటర్నరీ డాక్టర్ స్రవంతి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని రాస్ కృషి విజ్ఞాన కేంద్ర సంచాలకులు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె. శ్రీనివాస్ ప్రారంభించారు. పశువులను పరీక్షించి టీకాలు, మందులు ఉచితంగా అందించారు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.323/2022

శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు. ...వాదులు

-వర్సెస్-

తావేల్ల గోవిందస్వామి లక్ష్మి దుర్గా. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

తావేల్ల గోవిందస్వామి లక్ష్మి దుర్గా
భర్త టి.జి.క్రిష్ణమూర్తి, హిందు,
వయస్సు 63 సంవత్సరాలు, ప్రస్తుత నివాసం,
పలమనేరు గ్రామం మరియు పోస్టు,
చిత్తూరు జిల్లా, ఎ.పి.

పైనెంబరు దావాలో వాదులు, ప్రతివాది అయిన మీపైన దావా షెడ్యూలు దాఖల ఆస్థికి తమను వారసులుగా ప్రకటించమని కోరుతూ పై డిక్లరేషన్ కోరుతూ పై దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 7-05-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.109 B in survey No.138 admeasuring 120 Sq Yards or 108 Sq Feets, Plotted under L.P.No.431/85,Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal, Kurnool Dist.A.P.

Measuring.:
East - West : 18 feets.
North - South: 60 Feets

Bounded on :
East : Plot No.109 C.
West : plot No.109 A,
North : Plot No.108 B and
South : 60 Feet Road.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :7-05-2024

యం.డి.వి.జోగయ్యశర్మ,
వాదుల తరపు అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.157/2022 ఇన్ ఓ.యస్.నెం.323/2022

శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు. ...అర్జీదారులు

-వర్సెస్-

తావేల్ల గోవిందస్వామి లక్ష్మి దుర్గా. ...రెస్పాండెంటు

రెస్పాండెంటుకు నోటీసు

తావేల్ల గోవిందస్వామి లక్ష్మి దుర్గా
భర్త టి.జి.క్రిష్ణమూర్తి, హిందు,
వయస్సు 63 సంవత్సరాలు, ప్రస్తుత నివాసం,
పలమనేరు గ్రామం మరియు పోస్టు,
చిత్తూరు జిల్లా, ఎ.పి.

పైనెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపైన ఇంజంక్షన్ కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 07-05-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.109 B in survey No.138 admeasuring 120 Sq Yards or 108 Sq Feets, Plotted under L.P.No.431/85,Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal,Kurnool Dist. A.P.

Measuring.:
East - West : 18 feets.
North - South: 60 Feets

Bounded on :
East : Plot No.109 C.
West : plot No.109 A,
North : Plot No.108B and
South : 60 Feet Road.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :07-05-2024

యం.డి.వి.జోగయ్యశర్మ,
అర్జీదారు పరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.158/2022 ఇన్ ఓ.యస్.నెం.323/2022

శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు. ...అర్జీదారులు

-వర్సెస్-

తావేల్ల గోవిందస్వామి లక్ష్మి దుర్గా. ...రెస్పాండెంటు

రెస్పాండెంటుకు నోటీసు

తావేల్ల గోవిందస్వామి లక్ష్మి దుర్గా
భర్త టి.జి.క్రిష్ణమూర్తి, హిందు,
వయస్సు63 సంవత్సరాలు, ప్రస్తుత నివాసం,
పలమనేరు గ్రామం మరియు పోస్టు,
చిత్తూరు జిల్లా,ఎ.పి.

పైనెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపైన ఇంజంక్షన్ కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 07-05-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.109 B in survey No.138 admeasuring 120 Sq Yards or 108 Sq Feets, Plotted under L.P.No.431/85,Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal,Kurnool Dist.A.P.

Measuring.:
East - West : 18 feets.
North - South: 60 Feets

Bounded on :
East : Plot No.109 C.
West : plot No.109 A,
North : Plot No.108B and
South : 60 Feet Road.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :07-05-2024

యం.డి.వి.జోగయ్యశర్మ,
అర్జీదారు పరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.159/2022 ఇన్ ఓ.యస్.నెం.323/2022

శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు ...అర్జీదారులు

-వర్సెస్-

తావేల్ల గోవిందస్వామి లక్ష్మి దుర్గా. ...రెస్పాండెంటు

రెస్పాండెంటుకు నోటీసు

తావేల్ల గోవిందస్వామి లక్ష్మి దుర్గా
భర్త టి.జి.క్రిష్ణమూర్తి, హిందు,
వయస్సు 63 సంవత్సరాలు, ప్రస్తుత నివాసం,
పలమనేరు గ్రామం మరియు పోస్టు,
చిత్తూరు జిల్లా,ఎ.పి.

పైనెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిని కొలతలు వేయించమని కోరి అర్జీదాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 07-05-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.109 B in survey No.138 admeasuring 120 Sq Yards or 108 Sq Feets, Plotted under L.P.No.431/85,Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal,Kurnool Dist.A.P.

Measuring.:
East - West : 18 feets.
North - South: 60 Feets

Bounded on :
East : Plot No.109 C.
West : plot No.109 A,
North : Plot No.108B and
South : 60 Feet Road.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :07-05-2024

యం.డి.వి.జోగయ్యశర్మ,
అర్జీదారు పరం అడ్వకేటు, కర్నూలు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థుల ప్రభంజనం

విశ్వసాయి విద్యార్థులు విజయకేతనం

ప్రజాశక్తి తిరుపతి సిటీ : రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన ప్రధమ, ద్వితీయ ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలతో విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారని ఆ కళాశాల ప్రిన్సిపల్ జితేంద్ర ప్రసాద్ తెలిపారు. స్థానిక బైరవ పట్టణంలోని ఆ కళాశాల ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీనియర్ అధ్యాపక బందం కలిగి ప్రణాళికాయుత విధానాలు అనుసరించబట్టే విశ్వసాయి కళాశాల మంచి ఫలితాలు సాధిస్తోందని అన్నారు. సీనియర్ ఇంటర్మీడియట్ బై.పి.సి. విభాగంలో 1000 మార్కులకు గాను వి. భాసిత 990 మార్కులు, యస్. కె. ఫర్జానా 983, ఐ. గాయత్రీ దేవి 979, ఎ. ప్రశాంత్ 976, 900 మార్కులు పైన 21 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.



యం.పి.సి. విభాగంలో 1000 మార్కులకు గాను కె. రేష్మిత రెడ్డి 980, టి. అనూష 977, ఎ. తునుశ్రీ 969, ఎ. చిద్విసాయి ప్రవీణ్ 967, బి. సౌజన్య 964, కె. నేత్రానంద్ 961, జి సుజిత 960, 950 మార్కులు పైన 20 మంది, 900 మార్కుల పైన 71 మంది. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. జూనియర్ ఇంటర్మీడియట్ యం.పి.సి. విభాగంలో 470 మార్కులకు గాను యు. నవీనా 462, యన్. హర్షవర్ధన్ 462, జి. మేఘనా దేవి 461, పి.వి. రికేష్ 461, ఎ. గోవర్ధన్ రెడ్డి 460, యం. గ్రీష్మ రెడ్డి 460, 450 మార్కులు పైగా 22 మంది, 400 మార్కుల పైన 83 మంది అత్యుత్తమ ఫలితాలు సాధించారు. బై.పి.సి. విభాగంలో 440 మార్కులకు యన్. చేతన 426, మహమ్మద్ ఉమామా 420 మరియు డి. సంజన 419 మార్కులు 400పైగా 8 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ యం.ఇ.సి. విభాగంలో పి. విష్ణు 971 మార్కులను, జూనియర్ యం.ఇ.సి. విభాగములో యస్. రూప 473 మార్కులు సాధించి అగ్రస్థానములో నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు, టీచింగ్ స్టాఫ్ అభినందిస్తూ ఇకముందు పై చదువులలోను ఇదే స్ఫూర్తితో విజయాలు సాధించాలని శుభాభినందనలు తెలియజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

తిరుపతి "రామ్ అకాడమీ" విజయ భేరి

ప్రజాశక్తి-తిరుపతి సిటి: ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఇంటర్ ప్రధమ, ద్వితీయ సంవత్సరము పరీక్షా ఫలితాలలో తిరుపతి రామ్ అకాడెమి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో విజయభేరి మోగించినట్లు అకాడమీ బ్రాంచ్ హెడ్ మధుసూదన్ తెలిపారు. స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్ లోని ఆ కళాశాల ప్రాంగణంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రామ్ అకాడమీ ఉత్తమ ప్రణాళిక, అత్యుత్తమ విద్య బోధన అనుసరించి ఉత్తమ ఫలితాలు సాధిస్తోందని తెలిపారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో బైపీసీ లో 940 మార్కులకు పైగా విద్యార్థులు జగన్, సుష్మ, ప్రదీప్ పటేల్,



యూజద్ బాషా, ప్రశాంత్, జాహ్నవి. జూనియర్ ఇంటర్ ఎంపీసీ , బిపీసీ లో 420 పైగా విద్యార్థులు ప్రణమ్య, చరణ్ కార్తికేయ, గిరిప్రశాంత్, దిలీప్ కుమార్, లహరి అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ లో 94 %, సీనియర్ ఇంటర్లో 92 % ఉతీర్ణులైనట్లు వెల్లడించారు. తక్కువ మంది విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు అకాడెమీ చైర్మన్-వైవిఆర్, సీఈఓ - మధుసూదన్, డైరెక్టర్- నూకల శ్రీహరి ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

అధ్యాపక అధ్యాపకేతర బందానికి, తల్లిదండ్రులకు కతజ్ఞతలు తెలిపారు.

ఎన్ఆర్ఐ విజయదుందుభి

ప్రజాశక్తి-తిరుపతి సిటి:

స్థానిక న్యూ బాలాజీ కాలేజీలో ఉన్న ఎన్ఆర్ఐ విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థులుకు ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో విజయభేరి మోగించారని ఆ కళాశాల సీఈవో,స్టేట్ అకడమిక్ కోఆర్డినేటర్ జుపిటర్ ప్రసాద్ రావు తెలిపారు. సీనియర్ ఎంపీసీ, బైపీసిల్లో సాయి శరత్ చంద్ర 989, ఆర్ యశ్వంత్ 988,మార్కులు సాధించినట్లు తెలిపారు.అదే విధంగా జూనియర్ ఎంపీసీలో కే నికిత465, కే లాస్య శ్రీ464, కే విమల శ్రీ463,బైపిసి లో ఎం పూజిత435 మార్కులు సాధించారని తెలిపారు.ఈ విజయానికి కారకులైన ప్రిన్సిపాల్స్ కి, స్టాఫ్ కి అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులకు ఎన్ఆర్ఐ విద్యాసంస్థల చైర్మన్ ఆలపాటి రాజేంద్రప్రసాద్,ఫైనాన్స్ డైరెక్టర్ కె భాస్కర్ రావు,స్టేట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్ బాబు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఇంటర్లో శ్రీ ప్రగతి విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి -కోట : మండలంలోని శ్రీ ప్రగతి కళాశాల ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో తన్విత 983 మార్కులతో ప్రథమ స్థానం , గీతికా లక్ష్మీ సాయి 980 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. మొత్తం 128 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 121 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఎంపీసీలో 457 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, బైపీసీలో ఆశ్రిత 431మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. సీనియర్ సీఈసీలో మల్లీశ్వరి 907మార్కులతో ప్రథమ స్థానం సాధించారన్నారు. జూనియర్ సిఇసిలో పల్లవి418 మార్కులతో ప్రథమ స్థానం సాధించిందన్నారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ పసుపులేటి కిషోర్ అభినందించారు.

'ఎస్ఆర్' విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాలలో తిరుపతి నగర పరిధిలోని ఎస్ ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని కళాశాల జోనల్ ఇన్ ఛార్జ్ ఏ రమేష్ తెలిపారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో చింత హర్షవర్ధన్ 463, డేవిడ్ రాజు 462, మనోజ్ఞ 462, వెంకట ప్రసాద్ 461, పవన్ కళ్యాణ్ 460, ద్వితీయ సంవత్సరంలో భానుతేజ 981, సాయితేజ 978 మార్కులు సాధించి కళాశాల కీర్తిని ఇనుమడింప చేశారన్నారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపల్ సురేష్, స్కూల్ ప్రిన్సిపాల్ ఉమాదేవి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

విద్యావికాస్ స్టేట్ థర్డ్‌ర్యాంకు

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థి కె.ఎం మౌనిక(ఎంపిసి) 991మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో థార్డ్ ర్యాంకు సాధించిన్నట్లు శ్రీ విద్యావికాస్ జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ ప్రకాష్‌చంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఎంపిసి నందు దీపికా987 పట్టణ మూడో ర్యాంకు సాధించిన్నట్లు తెలిపారు. కెవి పళ్లవి957, సిఈసి ఫర్దౌస్922, జూనియన్ ఇంటర్ ఎంపిసి నందు గజశివాని462 మార్కులతో స్టేట్ ఆరో ర్యాంకు సాధించారని జస్వంత్458 మార్కులు సాధించగా బైపిసి విభాగంలో జెనిఫర్417, సిఈసి నందు శాన్యశ్రీ485 టౌన్ ద్వితీయ ర్యాంకు సాధించారని ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్ మధుమూర్తి, ప్రకాష్ చంద్రారెడ్డిలు తెలిపారు. అలాగే సినియర్ ఇంటర్ నందు 1000 మార్కులకు గాను



900మార్కులకు పైగా 23 మంది విద్యార్థులు, జూనియర్ ఇంటర్లో 400 మార్కులకు పైగా 28మంది విద్యార్థులు సాధించిన్నట్లు పేర్కొన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను విజ్ఞానదీప్తి విద్యాసంస్థల వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, రామంజులు, నరేష్ చంద్రారెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో వైఎస్ ప్రిన్సిపాల్ రాజు, ఏవో గోపి, అధ్యాపకులు రామదాసు, ఆగస్త అయ్యప్ప, కృష్ణబాబు, అఖిల, సుబ్బారావు, పూర్ణిమ, నిరూప పాల్గొన్నారు.

టౌన్‌ఫస్ట్ పిఎస్ఎన్ వివేకానంద

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో తమ కళాశాల ఎంపిసి విద్యార్థి దిలీప్‌కుమార్465 మార్కులు సాధించారని కళాశాల కరెస్పాండెంట్ సత్యనారాయణ తెలిపారు. అలాగే తమ కళాశాల విద్యార్థులు ఐశ్వర్య465, సాహితీ465, స్నేహా464, హాసిన463, లాస్య463, నిఖిత463, మౌనిక463, పల్లవి463, పల్లవీ శ్రీరామన్463, వాసవి463, ఉష్రశ్రీ463, నిఖిత463, గణేష్462, రణధీప్‌రెడ్డి462, వినిత462 ఎంపిసి విభాగంలో సాధించారని, బైపిసి విభాగంలో రక్షమా403, జ్యోతిక401 మొదటి సంవత్సరం సిఈసి విభాగంలో పూర్ణిమ480, చైతన్య శ్రీ478, వణుక్షా471, జాహ్నవిశ్రీ467, కావ్య453, నందకిషోర్451 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో పవన్987, చాందనీ985, కీర్తిరెడ్డి985, మహ్మద్ షఫాన్984, చరితా చౌదరి984, మౌహిత్983, ఆదర్శకుమార్983, సాయి



జాహ్నవీ982, అర్చనా982 మార్కులు, ద్వితీయ సంవత్సరం బైపిసి నందు మౌనికా శ్రీ974, వైష్ణవి 943, సుప్రియా 937 సిఈసి విభాగంలో సయ్యాద్ మున్నా923 మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ప్రిన్సిపాల్ నాగరాజశెట్టి, అధ్యాపకులు, సహరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల కరెస్పాండెంట్ సత్యనాయణ కృతజ్ఞతలు తెలిపారు.

'ఎమరాల్డ్స్' ప్రభంజనం


ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో తిరుపతి నగర పరిధిలోని నరసింహ తీర్థం మార్గంలోని ఎమరాల్డ్స్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిమ కనబరిచి మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని ఆ కళాశాల డైరెక్టర్లు ఇ. గిరిధర్, కె.


ఎం. రాధిక 968


ఎ. వేలుమురుగన్ 458


ఆర్. గణేష్ 478


బి. వాసు 489


జె.సి. నిఖిల్ జైన్ 975

విశ్వనాధ్ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో వాసు 489, రోహిత్ 487, బాలాజీ 486, రమ్య 482, యశ్వంత్ 482, లక్ష్మీనారాయణ 482, వేలుమురుగన్ 458, గిరిచరణ్ 454, పూర్ణేష్ 453, గణేష్ 478, మనోజ్ 469, సంజయ్ ఆచారి 468, మయాంక్ 466, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో నిఖిల్ జైన్ 975, ఖుషి 974, రాధిక 968, లిఖిత్ 967, ప్రణవ్ 961 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారన్నారు.

విజయం విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాల్లో విజయం విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజోమూర్తి తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో భరత్456, త్రిషా455, సమీనా455, నవ్య453 బైపిసి విభాగంలో424, ఎంఈసి తన్మయి486, సిఈసి విభాగంలో జెస్సీనా477, ప్రేమ్‌కుమార్461, యశ్వత్460, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి శృతి981, జోష్న981, రితికా972, జీజే970, బైపిసి అఖిల్949, సౌమ్య936, ఎంఈసి ముకేష్‌సాయి958 సిఈసి భరత్ 958, అనిల్954 అలాగే డాక్టర్ విట్ విజయం జూనియర్ కళాశాల ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వందశాతం ఉత్తమ ఫలితాలు సాధించారని ఎంపిసిలో ద్వితీయ సంవత్సరం తనుశ్రీ987, జగదీష్ చంద్రప్రసాద్971,



విశ్వజిత్968 ప్రథమ సంవత్సం ఫలితాల్లో ఎంపిసి వైష్ణవి455, గగనసాయి453 మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన కళాశాల డైరెక్టర్ శైలజామూర్తి ప్రిన్సిపాల్ జీవరత్నం నాయుడులను తేజోమూర్తి అభినందించారు.

వేదశ్రీ ఉత్తమ ప్రతిభ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షల్లో ఎంజీఎం కళాశాల విద్యార్థిని కన్నెమడుగు వేదశ్రీ విశేష ప్రతిభ కనబరిచింది. వేదశ్రీ ఎంపీపీ విభాగంలో 470కి 450 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా వేదశ్రీకి ఎంజీఎం కళాశాల డైరెక్టరు గుడ్లూరు మయూర్, ప్రిన్సిపాల్ వీఎస్ రత్నం పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఇంటర్లో ఉత్తమ మార్కులు సాధించిన కన్నెమడుగు వేదశ్రీని పలువురు అభినందించారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థుల ప్రభంజనం

"ఆర్ కె విద్యార్థులు ఫస్టు



ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఇంటర్ విద్యా మండలి ప్రకటించిన ప్రథమ, ద్వితీయ ఇంటర్ ఫలితాలలో స్థానిక రుక్మిణి క్రిష్ణస్వామి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థులు అన్ని గ్రూపులలో అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమంగా నిలిచారని కళాశాల కరస్పాడెంట్ శ్రీ.డికె బద్రినారాయణ తెలిపారు. జూనియర్ ఎంపీసీ 470 మార్కులకు గాను గుణశ్రీ464, ముంతాజ్461, హేమంత్ కుమార్457, రోహిత్457, ప్రియ455, భావన451, కీర్తన450 సాధించారు. జూనియర్ బైపీసీ 440మార్కులకు గాను సుమలత424, జువేరియా416, అఫ్రిన్415, స్వీటీ411 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీ 1000 మార్కులకు గాను మౌనిక984, సుస్మిత984, హంసవేణి984, దీక్షిత984, రజియబాను982 మార్కులు సాధించారు. సీనియర్ ఎంఈసీ 1000 మార్కులకు గాను చేతన980, తేజశ్విణి967, భవ్య958, హేమంత్950 మార్కులు సాధించారు. జూనియర్ ఎంఈసీ 500 మార్కులకు గానుకె పవిత్ర481, మోహనదుర్గ472, హితేష్ 469, అంజుం466, హర్ష465 మార్కులు సాధించారు. సీనియర్ బైపీసీ లోహిత ప్రియ954 మార్కులు సాధించారు. తమ కళాశాలలో ప్రతి సంవత్సరం అన్ని గ్రూపుల నందు విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధిస్తున్నారని కళాశాల ప్రిన్స్‌పాల్ ఎం.రమేష్‌బాబు తెలిపారు. విద్యార్థులను కళాశాల కరస్పాడెంట్ బద్రినారాయణ, ప్రిన్స్‌పాల్ రమేష్‌బాబు, అధ్యాపకులు అభినందించారు.

కృష్ణారెడ్డి బి వి కె గ్రూప్ ప్రభంజనం



ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఇంటర్ ఫలితాలలో కష్ణారెడ్డి బి.వి.కె. జూనియర్ కళాశాలా గ్రూప్స్ (డాక్టర్స్ మెడికల్ అకాడమి అమరావతి ఐఐటి అకాడమి) ప్రభంజనం సష్టించిందని ఆ విద్యా సంస్థల చైర్మన్ కష్ణారెడ్డి తెలిపారు. స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని ఆ విద్యాసంస్థల ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో తిరుపతిలోని కష్ణారెడ్డి బి వి కె గ్రూప్ (డాక్టర్స్ మెడికల్ అకాడమి అమరావతి ఐఐటీ అకాడమీ) విజయదుందుభి మోగించినది. ఈ విజయాలు సాధించడానికి దోహదపడిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల చైర్మెన్ బి.వి.కష్ణారెడ్డి కతజ్ఞతలు తెలిపారు. జూనియర్ బైపీసీలో.పి. శ్రీ లక్ష్మి 434/440,ఎన్.కిరణ్మయి 432,టి. హేమంతి 432,ఎస్.మహమ్మద్ సాదిక్ 431, కె. కావ్య 430, జూనియర్ ఎంపీసీలో ఎం సాయి నికిత 464, సిద్ధవటం నందిని 464, బి.భువనేశ్వరి 464, కె జాహ్నవి 464,గూడ లాస్య 464,సీనియర్ ఇంటర్మీడియట్ లో..ఎం . జయని (ఎంపీసీ) 988/1000, బి. రోషిత (బైపీసీ)986 మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆ సంస్థ డైరెక్టర్ పార్థివ్, అధ్యాపకులు అభినందించారు.

విద్యా జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: తమ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్షా ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారని కళాశాల కరెస్పాండెంట్ నవీన్ తెలిపారు. మొదటి సంవత్సరం చందన ఎల్‌ఎం అండ్ డి 481, రోహిత్ బైపిసి397, హర్షిత ఎల్‌ఎంఎల్ అండ్ డి 470, లక్షిత ఎంపిహెచ్ డబ్లూ ఎఫ్ 467, హాసినీ ఎంపిహెచ్‌డబ్యా ఎఫ్ 462 తృతియ సంవత్సరం శ్రావణి ఎల్‌ఎంఅండ్‌డి 930, రెడ్డిప్రసాద్ ఎంపిసి 922, లయా ఎల్‌ఎం అండ్ డి 914, వాసవి ఎంపిహెడ్ డబ్ల్యు ఎఫ్ 914 మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరెస్పాండెంట్ నవిన్‌కుమార్ అభినందించారు.

"శశి" హవా

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తనపల్లి లోని శశి జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో అత్యధిక మార్కులతో పాటు ఉత్తమ ఫలితాలను సాధించి అగ్రస్థానంలో నిలిచి తమ హావాను కొనసాగించారని ఆ సంస్థ చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎం.పీ.సీ విభాగంలో 1000 మార్కులకు గాను టి.ఎస్.ఎన్. వి.రవితేజ 985 ,జీ.కేశవ చౌదరి 985,యన్.లక్ష్మీప్రసాద్ 983, ఐ . యశ్వంత్ కుమార్ 982, యస్.అభిషేక్ 978 మార్కులు సాధించడమే కాకుండా 900 మార్కులకు పైగా 44.3 శాతం, ప్రథమ సంవత్సరం ఎం.పీ.సి విభాగంలో 470 మార్కులకు గాను. కే.కోమల్ 463, యమ్.మిథున్ 462, యన్. ఆర్.జితేంద్ర రెడ్డి 460 బి.పి.సి విభాగంలో 440 మార్కులకు గాను బి.ఆయేషా 432, డి.అబ్దుల్ వాజిద్ 429 మార్కులు,400 మార్కులకు పైగా 48.3 శాతం సాధించారు. ప్రథమ సంవత్సరంలో 98.9 శాతం, ద్వితీయ సంవత్సరం లో 97.5 శాతం ఉత్తీర్ణత సాధించి తిరుపతి జిల్లాలోని ప్రవేట్ జూనియర్ కాలేజీలలో ప్రథమ స్థానాన్ని సాధించడం గర్వకారణమని కళాశాల సి.ఈ.ఓ. ఎన్.వి.జి ప్రసాద్, డీన్ డాక్టర్. ఎన్. హరినాథ్ రెడ్డి, ఇన్చార్జ్ కె.రామారావు తెలిపారు. ఉత్తమ ఫలితాల సాధనకు కషిచేసిన విద్యార్థినీ విద్యార్థులను, అధ్యాపక బందాన్ని, వైస్ చైర్మన్ లక్ష్మీ సుప్రియ, డైరెక్టర్స్ బూరుగుపల్లి కిరణ్ కుమార్, స్వాతి అభినందించారు.



నారాయణ ప్రభంజనం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా నారాయణ విద్యాసంస్థల విద్యార్తులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారని ఆ కళాశాల డిజిఎం కొండలరావు తెలిపారు. స్థానిక ఎంఆర్ పల్లిలోని ఆ కళశాల బ్రాంచ్ ప్రాంగాణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో 7 మంది విద్యార్థులు 470కి 466 మార్కులు సాధించారని, బైపిసి విభాగంలో ఇద్దరు విద్యార్థులు 440కి 435 మార్కులు సాధించారన్నారు. ఎంపిసి విబాగంలో 460కి పైగా 281 మంది, బైపిసి విభాగంలో 430కిపైగా 9 మంది మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్తులను అభినందించారు. వారికి సహకరించిన తల్లిదండ్రులు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ వివేకానంద

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు అన్ని విభాగంల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల కరెస్పాండెంట్ మహేంద్రకుమార్, భాస్కర్ నాయుడులు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో లాక్షయా463, కావ్య463, బాలు462, హర్షిత461, సిందుజా461, భావన460, బైపిసి విభాగంలో గాయత్రి419, శైలు415, సాయి కిషోర్410, నిర్మల కుమార్409, రూఫినా403, సిఈసి విభాగంలో 480, హర్షవర్ధన్463, లోమిత454, ధనుశ్రీ444, కీర్తన431 ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి నందు తరుణ్‌కుమార్990, హర్షవర్ధన్986, పావని985, సుధా985, పూజిత984, బైపిసి విభాగంలో భవ్యశ్రీ974, ఏంజిల్967, కావేరి963, మేనకా మెర్లిన్955, సిఈసి విభాగంలో లక్ష్మి సాహితీ931, జశ్వంత్924, ఖాదీర్ విలాన్911 ఉత్తమ ఫలితాల సాధనలో నిరతరం కృషి చేసిన అధ్యాపకులకు, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం మహేంద్రకుమార్, భాస్కర్ నాయుడు ప్రిన్సిపాల్ రవీంద్రరారెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న కరెస్పాండెంట్

"శ్రీచైతన్య" సూపర్



ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఇంటర్ బోర్డు 2024 ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులతో శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు ఎప్పటిలాగే అగ్రస్థానం కొనసాగించారని ఆ విద్యాసంస్థల ఏజిఎం బివి.ప్రసాద్ తెలిపారు. స్థానిక గాందీరోడ్డులోని ఆ కళాశాల ప్రాంగాణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఎంపిసి ఫలితాలలో ఓ. మధుమిత (989), కె.పి. మోక్షిత (987), టి. లోహిత్ (987), గురువరన్(987), జిబి.కీర్తి (986), ఎం.బిందు (986), సి.లిఖిత (985), బి.సాయిస్వరూప (985), యం. సాయి నవనీత (985), ఎ. రాఘవి (985), టి. అమతవర్షిణి (985), బి. సాయికీర్తన (985), జి. భార్గవి (985), షేక్ షమీర్ అహమ్మద్ (985), యం,వి. కల్పన (985), బి. దివ్య (985) వంటి అగ్రస్థాయి మార్కులతో పాటు 950 పైన 684 మంది, 900 పైన 1918 మంది నిలిచారు. బైపిసిలో విభాగములో కె. ప్రియదర్శిని 986, డి. దివ్య 985, టి. కల్పన 984, యం. హిమవర్ష 983 వంటి ఉత్తమ మార్కులతో పాటు 950 పైన 84 మంది , 900 పైన 650 మంది నిలిచారు. జూనియర్ ఎంపిసిలో 470 మార్కులకు గాను ఎం.కీర్తన, ఎం.మహేశ్వరి, జె.మహేష్, వి.సందీప్ 466, పి.జ్ఞానదీక్షిత, పి.పవన్‌కుమార్, టి.నాగసారిక, ఎండి.జావిద్ 465 మార్కులతో పాటు 450పైగా 364 మంది , 400కు పైగా 2016 మంది విద్యార్థులు నిలిచారణి, బైపిసి విభాగంలో 440 మార్లుకు ఎన్.హరిత, ఇ.భువన హాసిని, టి.శారదదేవి, ఎం.గీతిక 433 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారని, వీరితోపాటు 420కిపైగా మార్కులు 39 మంది, 400కు పైగా మార్కులు 3411 మంది విద్యార్థులు సాధించారన్నారు. పోటీ పరీక్షలలో టాప్ ర్యాంకకుల సాధనే ధ్యేయంగా కృషి చేస్తూ, ఇంటర్ మీడియట్ పరీక్షలలో కూడా టాప్ మార్కులు సాధన అనేది మా సంస్థ విశేష ప్రణాళికలు, ఉత్తమ మెటీరియల్స్, అధ్యాపకుల నిరంతర కృషి, ప్రోత్సహంతోనే సాధ్యమన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అబినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ సుష్మా, నాగేంద్ర, డీన్‌లు కెఎల్‌జి.ప్రసాద్, రామమోహన్‌రావు, కుమార్, బాస్కర్‌లతో పాటు ప్రిన్సిపాల్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అశ్వ మేధలో అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి తిరుపతి సిటీ: తిరుపతి ఎయిరోబైపాస్ రోడ్డులోని "అశ్వమేధ" జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అద్భుతంగా రాణించినట్లు డైరెక్టర్లు అబ్దుల్ ఖత్, టి.ఎం. గోవర్ధన్ తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం బై .పి .సి లో డి . వర్షశ్రీ 433, ఏ . జోస్ 432, 429, 429 మార్కులు వచ్చాయని, వీరితో పాటు 45 మంది 400 మార్కులకు పైగా పొందారన్నారు. ఎం .పి .సి లో డి . శ్రీ వైష్ణవి 462, వెంకటరెడ్డి 462, పి . డేఫ్ 461, 462, ఎస్. వెంకట సాయి 460, 460 కె . యశస్వి 460 వీరితో పాటు 140 మంది 400 కు పైగా మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపిసి లో సాయి ప్రీతి 986, సుప్రీత్ 980, నియతి 979, పునీత్ అభిషిత్ 975, మార్కులు వీరితో పాటు 50 మంది 900 కు పైగా మార్కులు సాంధించారు. సీనియర్ ఎంపీసీ ఎం . అనూష 986, సాయి స్నేహం 1986, ఏ . దీపకీ 972 బీరితో పాటు 62 మంది 900 పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను డైరెక్టర్లతో పాటు ప్రిన్సిపాళ్ళు సుమతి, రామయ్య అధ్యాపకులు అభినందించారు.



గురుకులంలో ఇంటర్ ఫలితాలు భేష్

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సరాల ఫలి తాలు ఆనందదాయకంగా వున్నాయని కోట ఎస్సీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అద్దూరి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసీ, బైపీసీల్లో 55 మందికి 52 మంది ఉత్తీర్ణత పొందారన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ బైపీసీ గ్రూపుల్లో 60 మందికి గాను 58 మంది విద్యార్థులు పాస్ అయినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ లో 456, బైపీసీ లో 393 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ 938, బైపీసీ లో 919 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. తిరుపతి జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గృహాలన్నిటిలో అత్యధిక మార్కులు సాధించిన వారిలో మూడవ స్థానం దక్కిందన్నారు.

టౌన్ టాపర్‌గా సత్తా చాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-గంగవరం: మదర్ థెరిసా కాలేజీలలో ఇంటర్ ఫలితాల్లో టౌన్ టాపర్లుగా నిలిచినట్లు కాలేజీ అకడమిక్ అధికారి డాక్టర్ రాజేందర్ రెడ్డి, కరస్పాండెంట్ రవీంద్ర నాయుడు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపిసీలో జి సాయి బృందా 465మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా రెండవ సంవత్సరం ఎంపిసీలో కుమారి చేతన, వాహిని 986మార్కులు సాధించి టౌన్ టాపర్లుగా నిలిచారు. మొదటి సంవత్సరం బైపీసీలో ధనలక్ష్మి 433 మార్కులతో కళాశాల టాపర్గా నిలవగా రెండవ సంవత్సరం బైపిసి 977మార్కులు సాధించి రుతుశ్రీ కూడా కళాశాల టాపరుగా నిలిచినట్లు రవీంద్రబాబు తెలిపారు. మొదటి సంవత్సరం సీఈసీలో 481మార్కులు సాధించి వివన్ హనీయా ఫాతిమా కళాశాల టాపర్లు గాను రెండవ సంవత్సరం సీఈసీలో 941మార్కులు సాధించి రత్నా కళాశాల టాపర్‌గా నిలిచారు. ఎంఈసీలో 486 మార్కులు సాధించి ఎస్ గౌసియా కాను టౌన్ టాపర్ గాను రెండవ సంవత్సరం ఎంఈసి లో 937మార్కులతో ఎం రేష్మిత కళాశాల టాపరుగా నిలిచారని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు.

పూజిత, వికాస్ కళాశాల విజయభేరి

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: ఇంటర్మీడియట్ ఫలితాలలో పూజిత కళాశాల విజయభేరి మోగించింది. మొదటి సంవత్సరం 76విద్యార్థులకు గాను 65మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో టాప్ ర్యాంకు సాధించిన మొదటి సంవత్సరం విద్యార్థులు ఎంపీసీలో సుష్మ461, బైపిసీలో ప్రద్యులత 426 అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో బైపిసి నందు హేమ ప్రియ 410మార్కులు, సీఈసీ గ్రూప్ గౌతమి427 మార్కులు సాధించారు. వికాస్ జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సరం విద్యార్థులు 85శాతం ద్వితీయ సంవత్సరం 91శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఉగ్గుమూడి మనోహర్ తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపిసీ మహేంద్ర 399, సీఈసి నందు శిరీష368, ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో గ్రీష్మ 957, సిఈ సిలో అఖిల్861 సాధించినట్లు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాము తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ జూనియర్ బాలికల కళాశాలలో38 విద్యార్థులు పరీక్షలు రాయిగా నలుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె రమణయ్య తెలిపారు.

విక్రమ్ కాలేజ్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడు పేటలో విక్రమ్ కాలేజీ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చూపారు. సూళ్లూరుపేట డివిజన్లోనే 97శాతం అధిక మార్కులతో కాలేజీ పేర్లు చిరస్థా యిగా నిలబెట్టారు. శుక్రవారం ఇంటర్ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో విక్రమ్ కాలేజీ విద్యార్థులను ఆ కాలేజీ కర స్పాండెంట్ విజయ్ బాబు రెడ్డి అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వేమా హైస్కూల్ కరస్పాండెంట్ వేణుగోపాల్ రెడ్డి, విజన్ హైస్కూల్ కరస్పాండెంట్ సురేష్ రెడ్డి, విక్రమ్ కాలేజీ ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డిలు విద్యార్థులు కనబరిచిన అత్యుత్తమ ప్రతిభను కొనియాడి వారిని శాలవాలతో బహుమతులతో అభినందించారు.

పేదింట విరిసిన విద్యాకుసుమం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షల్లో పట్టణంలోని సున్నపు అరుంధతి వాడకు చెందిన రావినూతల వెంకటేష్, వనజల కుమార్తె రావినూతల శ్రీలక్ష్మి(జూనియర్ ఎంపీసీ) 447 మార్కులు సాధించింది. శ్రీలక్ష్మి సత్యవేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో చదువుతోంది. విడుదలైన ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో శ్రీలక్ష్మి తల్లిదండ్రులతో పాటు సున్నపు అరుంధతి వాడ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీలక్ష్మీనరసింహా కళాశాల విజయదుందుభి

ప్రజాశక్తి-కార్వేటినగరం: విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో శ్రీలక్ష్మీనరసింహా జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారని కళాశాల కరెస్పాండెంట్ దిలీప్‌కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థుల్లో డిల్లీశ్వర్య(ఎంపీసీ) 456 మార్కులు సాధించి కళాశాలకు మొదటి స్థానంలో నిలిచారని, అలాగే మొదటి సంవత్సరం బైపీసీలో హారిక 401మార్కులు, సీఈసీలో సిద్ధార్థ శర్మ 469మార్కులు, సాధించి మొదటి స్థానంలో నిలిచారన్నారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ఆర్.చాందిని(ఎంపీసీ) 977మార్కులు, యువాంజలి 952మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రత్యేక కార్యక్రమం ద్వారా విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ధనంజయరెడ్డి, పురుషోత్తం, వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ కిశోర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సర్కార్ కళాశాల టాపర్‌గా ఆకీఫా

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల టాపర్‌గా ఆకీఫా నిలిచింది. శుక్రవారం ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ స్వరూప వివరాలు వెల్లడించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో పి.ఆకీఫా(బైపీసీ) 951మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచినట్లు పేర్కొన్నారు. అలాగే లిఖిత ద్వితీయ సంవత్సరం (బైపీసీ) 781మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే మొదటి సంవత్సరం ఫలితాల్లో ఆర్.పి.నరసింహారావు(ఎంపీసీ) 420మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలిచారని, ఎమ్మెల్సీకి చెందిన వైష్ణవి 413మార్కులు సాధించి ద్వితీయస్థానంలోను, జే.శృతి(సీఈసీ) 411మార్కులు సాధించి తృతీయస్థానంలో నిలిచారన్నారు. మొదటి సంవత్సరం 28శాతం, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 45శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు.

ప్రతిభ కళాశాల విద్యార్థుల హవా..



ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలోని శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మునికిరణ్ (ఎంపీసీ) 463 మార్కులతో టౌన్ ఫస్ట్‌గా నిలిచాడు. రామ్‌చరణ్(461), మునిపూర్ణిమ(456), నందిని (448) మార్కులు సాధించారు. బైపీసీలో వై.బేగ్ 409మార్కులు, ఎం.అలీనా 381, సీఈసీలో ఐ.మధుమిత 422 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో దువ్వూరు కృషిత రెడ్డి 981 మార్కులతో కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. టి.నాని చరణ్(972), ఎన్.రేవంత్ కుమార్(972), జే.దీపిక 971మార్కులు సాధించారు. బైపీసీలో ఎం.శ్రియ 943 మార్కులతో కళాశాల ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంఈసీలో పి.ప్రదీప్ 888మార్కులతో టౌన్ ఫస్ట్, సీఈసీలో ఆర్.కామేష్ 823మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించాడు. ఈ సందర్భంగా కళాశాలలో కరస్పాండెంట్ జలదంకి విజయ బాబు రెడ్డి ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులను అభినందించారు.

ఎస్వీ జూనియర్ కళాశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్ : ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్‌వి జూనియర్ కళాశాల గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు సాధించిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ సి ప్రకాష్ బాబు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో గత సంవత్సరం 66 శాతం సాధించగా, ఈ సంవత్సరం 311 విద్యార్థులకు 241 మంది పాసై 77.49 శాతం, ఉత్తీర్ణత సాధించారని, మొదటి సంవత్సరంలో గత సంవత్సరం 42 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ సంవత్సరం, 438 విద్యార్థులకు 249 మంది పాసై, 56.84 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి టిటిడి ఈఓ ఎవి. ధర్మారెడ్డి, జెఈఓ వి. వీరబ్రహ్మం, దేవస్థానం విద్యాశాఖాధికారి ఎమ్. భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమగ్ర ప్రణాళిక, ప్రోత్సాహం, సూచనలు, సలహాలు దోహదపడ్డాయని కృతజ్ఞతలు తెలుపుతూ కళాశాల అధ్యాపకుల కృషిని ఈ సందర్భంగా కొనియాడుతూ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆ కళాశాల ప్రిన్సిపాల్ శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి భువనేశ్వరి పేర్కొన్నారు. టిటిడి యాజమాన్యం రూపొందించిన నిర్దిష్ట ప్రణాళికలు అనుసరించి, ప్రిన్సిపాల్ నిశిత పరిశీలన, అధ్యాపకుల కృషి ఈ ఫలితాలకు నిదర్శనమని టిటిడి జేఈవో గౌతమి, డిఈవో డాక్టర్ ఎం భాస్కర్ రెడ్డి అభినందించారు. ప్రథమ సంవత్సరంలో 82 శాతం, ద్వితీయ సంవత్సరంలో 83 శాతం ఉత్తీర్ణులయ్యారు. 570 మంది ఎ గ్రేడ్, 353 మంది బి గ్రేడ్ సాధించారు. కళాశాల టాపర్స్‌ని, వారి తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

కట్టుదిట్టంగా తనిఖీలు: కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు లోనికి వచ్చిన రోజు నుండి ఈ నెల 11వ తేదీ వరకు పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా లెక్కలు చూపని నగదు రూ.2,29,66,410 సీజ్ చేయడం జరిగిందన్నారు. ఉచిత తాయిలాలు కింద పంపిణీ చేసేందుకు ఉన్న బియ్యం, వాల్ క్లాక్స్, కుక్కర్స్, డ్రెస్ మెటీరియల్స్‌లతో కలసి రూ.46,98,845 విలువ చేసే వస్తువులు, రూ.4,47,35,387 విలువ చేసే బంగారం, వెండిని సీజ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. రూ. 50వేలకు పైన ఆధారాలు లేకుండా నగదు తీసుకెళ్తే చర్యలుంటాయని జిల్లా ఎన్నికల అధికారి హెచ్చరించారు.

వైసీపీ నుండి టిడిపిలో చేరిన కో ఆప్షన్ సభ్యులు



ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: టిడిపి పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే సికే బాబు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, మొదలియార్ సంఘం సీనియర్ నేత సిఎంటి త్యాగరాజన్, సీనియర్ నేతలు చంద్రప్రకాశ్, బాలాజీ నాయుడులు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టిడిపిలో చేరిన నాయకులు రమేష్, హర్షద్, రాహుల్, సంతోష్, కుషాల్, విష్ణు, శ్యామ్, కష్ణ మూర్తి, నటరాజన్, ఎన్ శివరామన్, వినయ్, వినోద్, తిలక్, కుప్పస్వామి, లవన్ కుమార్, పుష్ప, సుమంత్, జోసంత్, పవన్, శరవణ, జయంత్, రవి, ఈశ్వర్, యోగనాథ్, విఘ్నేష్, అన్ను, చిట్టిబాబు నాయుడు, బాల మురుగన్, హరిబాబు, నంద కుమార్, గిరిబాబు తదితరులు టిడిపి కండువాలు వేసుకున్నారు.

రాయలసీమ ప్రభంజనం



ఉమేష్ గీతిక ఖాజీ మొహమ్మద్ షాహిద్ బెల్లంకొండ శ్రీను

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్ర విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో స్థానిక రాయలసీమ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. జూనియర్ బైపీసీలో గీతికి 430మార్కులు, పద్మశ్రీ 411, ఎంపీసీలో షాహిద్ 460, బి.శ్రీను 460, సిఈసిలో నాగేశ్వరి476, మునిరెడ్డెమ్మ470, రేవతి463 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీలో హరి970, బైపీసీలో నందు936, మేఘన936, సిఈసిలో కీర్తన965 మార్కులు సాధించి కాలేజీకి ఖ్యాతిని తెచ్చారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ జయభారతిరెడ్డి, సిబ్బంది అభినందనలు తెలిపారు.

సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి-చిత్తూరురెడ్స్: అత్యుత్తమ ఫలితాలతో బంగారుపాళ్యం పీవీఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో విద్యార్థి శ్రావణి 910మార్కులు సాధించి కళాశాల మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మొదటి సంవత్సరంలో పూజ447మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది. ఈ మేరకు వివరాలను ప్రిన్సిపాల్ వందన త్రిపాఠి తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వంద శాతం ఉత్తీర్ణత



ప్రజాశక్తి -సత్యవేడు: ఇంటర్ ఫలితాల్లో సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల, అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరం విద్యార్థులు 88 మంది పరీక్షలకు హాజరు కాగా 88 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 73 మంది పరీక్షలు రాయగా 73 మంది ఉత్తీర్ణులైనట్లు స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచార్యులు పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ఇంటర్ రెండవ సంవత్సర సంబంధించి 75 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరు కాక 75 మంది ఉత్తీర్ణులు కాగా మొదటి సంవత్సరంలో 72 మంది విద్యార్థినులకు 72 మంది ఉత్తీర్ణులైనట్లు బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన పేర్కొన్నారు.

'టిఎంఆర్' విద్యార్థుల విజయ దుందుభి

ప్రజాశక్తి- చిట్టమూరు: మండల పరిధిలోని కొత్తగుంట సర్కిల్‌లోని టీఎంఆర్ కళాశాల విద్యార్థులు సీనియర్, జూనియర్ ఇంటర్ ఫలితాలలో విజయ దుందుభి మోగించారు. సీనియర్ ఎంపీసీలో టి లిఖిత (1000)కి 966 మార్కులతో మండల ఫస్ట్, మండల సెకండ్ ఏ కీర్తి వెయ్యికి 964 మార్కులతో మండల థర్డ్, ఎస్ చందన వెయ్యికి 958 మార్కులు సాధించారు. సీనియర్ బైపీసీలో పి సంధ్య వెయ్యికి 882, కే. నీలిమ 865 మార్కులు సాధించారు. సిఇసిలో మండల ఫస్ట్ సి. కార్తిక్ వెయ్యికి 927 మార్కులు, జూనియర్ ఎంపీసీలో కాలేజీ ఫస్ట్ ఈ నాని 470కి 451 మార్కులు, రాకేష్ 450 మార్కులు సాధించారు. బైపీసీలో వి చండేశ్వరి 420కి 402 మార్కులు సాధించింది. సిఇసిలో ఐ గాయత్రి 500కి 411 మార్కులు సాధించింది. అత్యధిక మార్కులతో సీనియర్ ఇంటర్లో 95 శాతం ఫలితాలు, జూనియర్ ఇంటర్లో 92 శాతం ఫలితాలను సాధించిన సంస్థ టిఎంఆర్ జూనియర్ కళాశాల అని ఆ కళాశాలల కరస్పాండెంట్ టీ మనోహర్ రెడ్డి తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు.



లో వోల్టేజ్ సమస్య తీర్చండి..


ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

- ఇప్పటికే 18బోరు మోటార్లు కాలిపోయాయి
- తక్షణ చర్యలు చేపట్టాలని రైతుల ఆందోళన

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: లో వోల్టేజ్ సమస్యతో తమ వ్యవసాయ బోరు మోటర్లు కలిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని ఆలపల్లి గ్రామంలో లో వోల్టేజీ సమస్య అధికంగా ఉందని, రెండు రోజుల్లో వేర్వేరు రైతుల పొలాల్లో బోరు మోటార్లు కలిపోయినట్లు రైతులు వాపోయారు. ఈ విషయంగా శుక్రవారం మీడియాతో తమ గోడు వెల్లబుచ్చుకున్నారు. అనేక సార్లు విద్యుత్ అధికారులకు సమస్యను చెప్పినా పట్టించుకోవడం లేదని, ఫలితంగా మోటర్లు, స్టార్టర్లు మరమ్మతులకు గురవుతున్నట్లు చెప్పారు. అప్పులు చేసి పంటలు పండిస్తుంటే, దీనికి తోడు లో వోల్టేజీ వల్ల మరమ్మతులకు అధిక ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామ పరిధిలో లో వోల్టేజీ సమస్యను తీర్చాలని కోరారు. అలా కాని పక్షంలో రైతులంతా ఏకమై సబ్‌స్టేషన్‌ను ముట్టడించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

అరాచకాలకు పుట్టినిల్లు టిడిపి

వైకాపా ముస్లీమ్ మైనార్టీ నాయకులు

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: అరాచకాలకు పుట్టినిల్లు చిత్తూరు టీడీపీ ఆఫీస్ అని వైసీపీ ముస్లిం నాయకులు దుయ్యబట్టారు. అన్నదమ్ముల్లా కలసిమెలసి జీవించే చిత్తూరు ముస్లిం లపై , చిత్తూరు ప్రజలపై బెంగళూరు కు చెందిన ముఠా నాయకుడు గురజాల జగన్ చేస్తున్న దండయాత్ర ను చిత్తూరు వాసులు సమర్థవంతంగా ఏదొర్కొంటామని వారు హెచ్చరించారు. పవిత్ర రంజాన్ పర్వదినాన ఎలాంటి ఆహ్వానం లేకుండా, ఖాజీ మరియు కమిటీ సభ్యులను ఎలాంటి అనుమతులు అడగకుండా బందిపోటు దొంగలా మద్యం మత్తులో ఉన్న సుమారు యాభై మందితో ఈద్గాలో దూరటం ముస్లింలను , మతపెద్దలనూ అవమాన పరచటం కాదా అని వారు ప్రశ్నించారు. ముస్లీం ల ప్రార్థనా మందిరంలో సాక్షాత్తు ఖాజీ , మతపెద్దల సమక్షంలో దౌర్జన్యకాండకు తెరలేపి మీ పబ్లిసిటీ కోసం ప్రాకులాడటం తగదని హెచ్చరించారు.బీజేపీ తో చెట్టాపట్టాల్ వేసుకుని ముస్లీం లను మభ్యపెట్టడానికి వస్తున్నారన్న భావనతోనే ముస్లిం యువకులు టీడీపీ బందిపోటు దొంగలను అడ్డుకున్నారన్నారు. గత ఐదేళ్ళుగా విజయానందరెడ్డి రంజన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ విందులు, రంజాన్ తోఫాలు పంపిణి చేసారని , అంతే కాకుండా ముస్లిం లకు ఎలాంటి ఆపద అన్యాయం జరిగినా తానున్నానంటూ ముందుండే నాయకుడని వారు కొనియాడారు. అదేవిధంగా ప్రతి ఏటా రంజాన్ పర్వదినాన ప్రార్థనా మందిరంలో విజయానందరెడ్డి శుభాకాంక్షలు తెలపడం ఆనవాయతీగా వస్తున్నదేనని వారు తెలిపారు. జగనన్న సంక్షేమ పథకాలలోనూ , విజయానందరెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలలో అత్యధిక లబ్ధిదారులు ముస్లింలేనని అందుకే ముస్లింలు ఏకపక్షంగా వైసిపికి అండగా ఉన్నామని వారు అన్నారు. ఈ సమావేశం లో ముస్లిం నాయకులు రషీద్ , ఘనీ, షఫీ, సయ్యద్, షకీల్, మస్తాన్ ఖాన్, నవాజ్, మొహిద్దీన్, ఆరిఫ్, ముస్తాక్ పాల్గొన్నారు.

పుత్తూరు బార్ అసోసియేషన్ ఎంపిక



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు కోర్టు పరిధిలోని బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా జి రాజారెడ్డి, కార్యదర్శిగా కె మురళి రెడ్డి, ఉప కార్యదర్శిగా ఎల్ భాస్కరరావు, ట్రెజరర్‌గా దిలీప్ రెడ్డి, లైబ్రేరియ్‌గా శ్రీధర్, లేడీస్ రిప్రజెంటేటీవ్‌గా జిపి సూర్య, తదితరులను సభ్యులుగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ పురుషోత్తం మాట్లాడుతూ న్యాయవాదులకు అన్ని వేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

నేడు టీడీపీ ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని సంగనపల్లి పంచాయతీలో శనివారం టీడీపీ ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు టీఎం బాబు నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వైసీపీ మండలాధ్యక్షులుగా సుధారాణి


నియామకపత్రం అందిస్తున్న ఎమ్మెల్సీ భరత్

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని బందార్లపల్లి పంచాయతీ లింగాపురంకి చెందిన సుధారాణి వైసిపి మండల అధ్యక్షులుగా నియమితులైయ్యారు. శుక్రవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ భరత్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మహిళా అధ్యక్షురాలుగా బాధ్యత అప్పగించిన వైసీపీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బాబు రెడ్డి, జిల్లా నేత రామకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న క్యాషియర్‌కి సన్మానం



ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలం లోని తూగుండ్రం సప్తగిరి గ్రామీణ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న క్యాషి యర్ ప్రదీప్‌కుమార్‌కి శుక్రవారం సన్మానం చేశారు. బదిలీపై ఆయన రేణిగుంటకు వెళ్లడంతో బ్యాంక్ మేనేజర్ కృపానందం బ్యాంక్ సిబ్బంది, సంఘమిత్రాలు సన్మానం చేశారు. ఆయన బ్యాంకుకు ఖాతాదారులకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సంఘమిత్రాలు చంద్రకళ, మునిలక్ష్మి, సాబేర, కస్తూరి బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- నూతన హెల్త్ ఆఫీసర్‌కు సీఐటీయూ వినతి


హెల్త్ ఆఫీసర్‌ని కలిసిన సీఐటీయూ నేతలు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన హెల్త్ ఆఫీసర్ అనిల్‌కుమార్ నాయక్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు, యూనియన్ ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ కార్మికులకు రెండు సంవత్సరాలుగా ఇవ్వాల్సిన యూనిఫాం, చెప్పులు, కొబ్బరి నూనె, సోపులు వంటివి ఇవ్వాలని, పర్మినెంట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, ఔట్సోర్సింగ్ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్‌కి ఆధార్ కార్డులు అప్డేట్ చేయాలని, చనిపోయిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని హెల్త్ ఆఫీసర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన స్పందిస్తూ తన పరిధిలోని సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మైనింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి


- టిడిపి కూటమి అభ్యర్థి పాశిం సునీల్‌కుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంతంలో మైనింగ్ కార్యకలాపాలు సజావుగా సాగకుండా అడ్డుకుంటున్న పలువురు మైనింగ్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని టిడిపి కూటమి అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ డిమాండు చేశారు. గూడూరు టిడిపి కార్యాలయంలో టిడిపి కూటమి నాయకులు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరులో సుమారు వంద మందికి అనుమతులు మంజూరు చేయగా ఐదు, ఆరు శాతం మంది మాత్రమే మైనింగ్ చేసుకునేలా మైనింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. మిగిలిన వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ ప్రాంతంలో అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలని అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఎలాంటి చర్యలూ తీసుకోవడంలేదన్నారు. పోలీస్ అధికారులు న్యాయస్థానాల ఉత్తర్వులను ఖాతరు చేయకుండా అక్రమ వ్యాపారులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ విచారణ జరిపి మైనింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ వెంకటగిరి మున్సిపల్ వైస్ ఛైర్మన్ శాతరాసి బాలయ్య ఆధ్వర్యంలో 8వ వార్డు మరాటపల్లి మిట్ట కాలనీలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ శాసనసభ వైసిపి అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, ఎంపి అభ్యర్థి మద్దెల గురుమూర్తిని గెలిపించాలని కోరుతూ వైస్ ఛైర్మన్ శాతరాసి బాలయ్య నేతృత్వంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ జలగం కామాక్షి , పెరియవరం పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ నారి సురేష్, వైసిపి నాయకులు శాతరాసి సోమశేఖర్ , మేరిగ రమణమ్మ , సచివాలయ కన్వీనర్ శాతరాసి దామోదర్, వైసిపి నాయకులు దావాల వెంకటేష్ , వయ్యావురు భాస్కర్ , వయ్యావురు ధనుంజయ , వయ్యావురు సుమన్ పాల్గొన్నారు.

పోలింగ్ రోజున ఎలాంటి సమస్యా తలెత్తకూడదు: వెంకటరెడ్డి



అధికారులకు దిశానిర్దేశం చేస్తున్న ఆర్‌డీవో

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: పోలింగ్ రోజున ఎలాంటి సమస్య తలెత్తకూడదని ఎన్నికల అధికారి, ఆర్డీవో వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం నగరి వెలుగు కార్యాలయంలో నియోజవర్గంలో ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ఆయన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల రోజున చేపట్టవలసిన అంశాలను ఆయన విశదీకరించారు. పోలింగ్ బూత్‌లో, వెలుపల చేపట్టాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ అనంతరం పాటించాల్సిన చర్యలు తదితర అంశాలను ఆయన విపులంగా వివరించారు. ఎలాంటి సమస్య తలెత్తకూడదని సిబ్బంది అప్రమత్తంగా ఎన్నికల విధులను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఆర్ఐలు, సర్వేయర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ ద్రౌపది సమేత ధర్మరాజుల కల్యాణం



ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల కళ్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. మండలంలోని కొత్తపల్లి పంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట, కొటార్లపల్లి, 48బసివిరెడ్డిపల్లి గ్రామ ప్రజల సమక్షంలో పురోహితులు కార్తికేయ అయ్యగార్లు సమేత ధర్మరాజు స్వామివార్లకు పూలమాలలతో అలంకరించి ప్రధాన హోమం నిర్వహించి వేద పండితుల మధ్య మంగళవాయిద్యాల నడుమ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.

ఆ సీఐపై చర్యలు తీసుకోండి..

- మహిళని చూడకుండా అనుచితంగా మాట్లాడారు
- కలెక్టర్, ఎస్పీ, ఆర్‌డీవోలకు బాధితుల ఫిర్యాదు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: బంగారుపాళ్యం మండలం 172మొగిలి వెంకటగిరికి చెందిన రైతుల మామిడిచెట్లు, కొబ్బరి చెట్లును దౌర్జన్యంగా నరికివేసిన భూ కబ్జాదారులు మహేంద్రను వెంటనే అరెస్టు చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. బాధిత రైతులు సుబ్రమణ్యం, కృష్ణయ్య, లోకేశ్వరలు శుక్రవారం చిత్తూరు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. భూకబ్జాదారుడు మహేంద్ర తమపై దౌర్జన్యంగా వ్యవహరించి 150మామిడి చెట్లు, 40కొబ్బరి చెట్లు నరికేశాడని అధికారుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులను ఆశ్రయిస్తే అక్కడి సిఐ తొలతగా కేసు నమోదు చేయకుండా ఇబ్బంది పెట్టి, ఆలస్యంగా ఫిర్యాదు తీసుకున్నట్లు వివరించారు. ఆ తరువాత విచారణ పేరిట బాధితులు సుబ్రమణ్యంను పొలం వద్దకు రమ్మన్న సీఐ కబ్జాదారులను వెంటబెట్టుకొచ్చారని తెలిపారు. అక్కడ సీఐ ఎదుటే బాధితులపై వారు దౌర్జన్యం చేస్తున్నా పట్టించుకోలేదన్నారు. కబ్జాదారులను వదిలేసి తమపై సీఐ అనుచితంగా ప్రవర్తించాడని, బాధితుల తరపు మహిళల సెల్‌ఫోన్‌లు లాక్కొని అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆవేదన వెల్లబుచ్చుకున్నారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులే మానసికంగా ఇబ్బంది పెట్టారని వాపోయారు. తమ పట్ల అనుచితంగా వ్యవహరించిన సీఐపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల ఎదుట మొరపెట్టుకున్నారు. కబ్జాదారుడిని అరెస్ట్ చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, పలమనేరు ఆర్‌డీవో, డీఎస్పీలను కలిసి ఫిర్యాదు చేశారు. బాధితుల ఆవేదన విన్న అధికారులు పరిశీలించి తగు న్యాయం చేస్తామని తెలిపారు.



మద్దతుగా నిలిచిన సీఐటీయూ నేత

బాధిత రైతులకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు మద్దతుగా నిలబడ్డారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేసి రక్షణ కల్పించాలని కోరారు.

ఏపి పీజీఈసెట్ ప్రవేశ పరీక్షకు

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఏపిపీజీఈసెట్-2024 ద్వారా ఎంటెక్, ఎం ఫార్మసీ, ఫార్మా డీ కోర్సులకు మే 29, 30, 31న ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ప్రొఫెసర్ టి. రమ్య తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ ప్రవేశ పరీక్ష 13 సబ్జెక్టులకు సంబంధించి నిర్వహిస్తున్నామన్నారు. బయోటెక్నాలజీ, కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్, మెకానికల్, జియో ఇంజనీరింగ్, జియో ఇన్ఫ్రామాటిక్స్, ఫుడ్ టెక్నాలజీ, నానో టెక్నాలజీ, ఫార్మసీ, ఇన్స్ ట్రుమెంటేషన్ వంటి ఇంజనీరింగ్ సబ్జెక్టులలో పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుండి నాలుగున్నర గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. గత నెల 17న ఆన్లైన్ అప్లికేషన్ ప్రక్రియ మొదలైందన్నారు. దరఖాస్తు రుసుము ఓసీలకు రూ.1200, బీసీలకు రూ.900, ఎస్సీ ఎస్టీలకు రూ. 700 రూపాయలుగా నిర్ణయించామన్నారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఏప్రిల్ 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చుని, తర్వాత ఏప్రిల్ 21 నుండి అపరాధ రుసుము రూ.1500 రూపాయలతో 28వ తేదీ వరకు, రూ.2000 అపరాధ రుసుముతో ఏప్రిల్ 29 నుండి మే 5వ తేదీ వరకు, ఐదువేల రూపాయల అపరాధ రుసుముతో మే 6 నుండి 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఔత్సాహిక విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు ఎస్వీయూ వెబ్సైట్ ను పరిశీలించుకోవాలని కోరారు.

చంద్రగిరిలో 22 మంది వలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి)

చంద్రగిరి పట్టణం ఒకటవ సచివాలయ పరిధిలోని 23 మంది వాలంటీర్లకు గాను 22 మంది వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. వాలంటీర్లందరూ తమ రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో సూర్య సాయికి అందజేసి తమ రాజీనామాలను వెంటనే ఆమోదించాలని కోరారు. అనంతరం చంద్రగిరి దాసరి వీధిలో ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మిని 22 మంది వాలంటీర్లు కలిశారు. తాము తమ పదవులకు రాజీనామా చేసి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గెలుపు కోసం కష్టపడతామని ఆమెకు స్పష్టం చేశారు. దీంతో చెవిరెడ్డి లక్ష్మి ప్రతి ఒక్కరిని ఘనంగా సన్మానించి మరోసారి జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ వాలంటీర్ పదవులు అన్నీ తిరిగి ఇప్పించే బాధ్యత మోహిత్ రెడ్డి తీసుకుంటారని ఆమె ధైర్యం చెప్పారు.



'రాయలసీమలో బలిజలకు ప్రాధాన్యత లేదు'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాయలసీమ జిల్లాల పరిధిలో బలిజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే సీట్ అయినా కేటాయించిందా అని కాపు జేఏసీ కన్వీనర్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు ప్రశ్నించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బలిజలకు కాపు జేఏసీ ఆధ్వర్యంలో రాజకీయ చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక బలిజలకు ఆర్థిక స్వావలంబన కార్యక్రమాలకు దూరం చేశారన్నారు. వైసిపి మళ్లీ అధికారంలోకి వస్తే సొంత ఇంటికి బాడుగలు (కప్పాలు) కట్టే పరిస్థితులు తీసుకొస్తారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఫోరం ఫర్ బెటర్ ఏపీ కన్వీనర్ ఆరేటి ప్రకాష్, ఆకురాతి రమేష్, చెంచు, బండ్ల లక్ష్మీపతి పాల్గొన్నారు.

షర్మిల బస్సు యాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

మతతత్వ బిజెపి పాలనలో మునిగిపోతున్న భారత నావను కాపాడాలంటే మార్పు అనివార్యమనీ, అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇండియా కూటమి శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పోతుగుంట రాజేష్ నాయుడు అన్నారు. స్థానిక గోపాలవరంలోని పోతుగుంట నివాసంలో శనివారం ఇండియా కూటమి మిత్రపక్షాలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 14వ తేదీన శ్రీకాళహస్తి పట్టణంలోని బేరివారి మండపం వద్ద నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బహిరంగ సభను జయప్రదం చేయాలని మీడియా ముఖంగా ఆయన పిలుపునిచ్చారు. తన తండ్రి పోతుగుంట గురవయ్య నాయుడు టిడిపికి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. మచ్చలేని నాయకుడిగా, అజాతశత్రువుగా కీర్తి గడించిన తన తండ్రికి టిడిపి అధిష్టానం ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వడంలో విస్మరించిందని వాపోయారు. తండ్రి ఆశయాల సాధనల కోసం వైద్య వత్తిని, వ్యాపారాలను వదులుకొని రాజకీయాల్లోకి అడుగు పెట్టాననీ, తనకూ టిడిపి అధిష్టానం మొండి చెయ్యి చూపిందని విచారం వ్యక్తం చేశారు. విద్యావంతుడిగా, యువకుడిగా శ్రీకాళహస్తి రాజకీయాల్లో, అభివద్ధిలో తాను మార్పు కోరుకుంటున్నాననీ, ఆ మార్పు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నమ్మి హస్తం గూటికి చేరినట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధిష్టానం తనకు ఆపన్నహస్తం అందించి ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, వైఎస్ షర్మిల, చింతా మోహన్ కు ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో నడిపి శ్రీకాళహస్తి రాజకీయ చరిత్రలో తనకంటూ ఓ స్థానాన్ని లిఖించుకుంటానంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో దేశ, రాష్ట్ర ప్రజలు హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించాలనీ, మార్పును స్వాగతించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా శ్రీనివాసులు, చిరంజీవి, కూలి రవి, సీపీఎం నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, సీపీఐ నాయకులు జనమాల గురవయ్య, మించల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరులో... ఈనెల 14న సాయంత్రం పుత్తూరులో షర్మిలమ్మ బస్సు యాత్ర ఉంటుందని, జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కేశవులు కోరారు. ఎంఎల్ఎ అభ్యర్థి రాకేష్‌రెడ్డి గృహంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేశవులు మాట్లాడుతూ పుత్తూరులో సాయంత్రం ఆరు గంటలకు కార్వేటినగరం రోడ్డులో షర్మిలమ్మ బస్సు యాత్ర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లోహితరాజు, గోపిరాయల్, భాగ్యరాజ్, సుధాకర్ పాల్గొన్నారు.

స్థానికున్ని...ఆదరించండి : ఆవుల గోపి

ప్రజాశక్తి -శాంతిపురం

'నేను స్థానికుడ్ని... ఇక్కడ పుట్టి ఇక్కడ పెరిగిన వాడిని... నన్ను ఆదరించండి' అని కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల గోపి ప్రజలను అభ్యర్థించారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన కుప్పంలో పాతపేట కొత్తపేట, మసీదు ప్రాంతాల్లో తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నుకుంటే ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి కష్టసుఖాల్లో తమ వెంట నడుస్తూ కుప్పం ప్రాంత అభివద్ధికి తన వంతు కషి చేస్తానని అన్నారు. అనంతరం గుడిపల్లి మండలం బెగ్గలపల్లి, బండ కొత్తూరు, గోకర పల్లె లో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కుప్పం పార్టీ అధ్యక్షుడు మునుస్వామి, చంద్రప్ప పాల్గొన్నారు.


శ్రీకాళహస్తిలో..


పుత్తూరులో..


శాంతిపురంలో...

అన్నీ ఉన్నా...అందని నీరు..

ప్రజాశక్తి - కెవిబిపురం

మండుటెండలో ఓ గంట తాగునీరు లేకపోతే విలవిలలాడిపోతాం.. చల్లని నీరు ఎక్కడ దొరుకుతుందా? అని పరుగులు తీస్తాం. అయితే కెవిబిపురం మండలం కొత్తూరువాసులకు మాత్రం తాగునీటి తిప్పలు ఏళ్ల తరబడి తప్పడం లేదు. అన్నీ ఉన్నా అందని నీళ్లన్న చందంగా వీరి పరిస్థితి ఉంది. ఎన్నికలపుడు పాలకులు వస్తారే తప్ప, మిగిలిన రోజుల్లో తమ గోడు వినే దిక్కులేదని గ్రామస్తులు వాపోతున్నారు. తాగునీటి కోసం సుదూర ప్రాంతాల్లోని పొలాల్లోకి వెళ్లి బోర్ల వద్ద నీళ్లు తెచ్చుకుంటున్నామని 'ప్రజాశక్తి'కి తెలిపారు.

కొత్తూరు గ్రామంలో వంద కుటుంబాలు ఉన్నాయి. వీరంతా రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు. ఉదయం నిద్రలేచి కూలి పనులకు వెళితే మరలా తిరిగి సాయంత్రం గూటికి చేరుకుంటారు. కొత్తూరు గ్రామంలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేశారు. అయితే పైపులు అమర్చడం మరిచారు. విద్యుత్ మోటారు నీరు అవసరాలకు వాడుకోడానికే తప్ప దాహం తీర్చుకోడానికి ఒక్క చుక్క కూడా పనికిరాదు. ఉప్పునీరు. ఆరు బోర్లు ఉన్నప్పటికీ ఒక్క చేతి బోరు తప్ప మిగిలిన ఐదూ ఒట్టిపోయి మరమ్మతులకు గురై


నీటి కోసం నిరీక్షణ


ట్యాంక్ ఉన్నా పైపుల్లేవ్
ఒట్టిపోయిన బోర్లు
కొత్తూరులో తాగునీటి తిప్పలు

రెండేళ్లవుతోంది. వీటిగురించి పట్టించుకున్న అధికారి లేడు. తాగునీటి కోసం వ్యవసాయ పొలాలను ఆశ్రయించాల్సిందే. రెండేళ్లుగా వీరి గోడు అధికాఉరులకు చెబుతున్నా వినే దిక్కు లేదు. ఎన్నికలు వస్తే హామీలు కుమ్మరిస్తారే తప్ప, అధికారంలోకి వచ్చాక పట్టించుకునే దిక్కులేదని వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కొత్తూరు గ్రామ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చాలని కోరుతున్నారు.

చాలా దూరం వెళ్లాల్సిందే : కన్నయ్య, గ్రామస్తుడు

తాగునీటి బోర్లు మరమ్మతుకు గురయ్యాయి. నీటి కోసం మహిళలు, పిల్లలు, పెద్దలు ఆమడ దూరం వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి. సంబంధిత అధికారులు స్పందించరు. వేసవి మండుతోంది.. కనీసం ఈ వేసవికైనా బోర్లు మరమ్మతుకు గురిచేస్తే 'ఎన్నికల పుణ్యమా' అని గుక్కెడు నీళ్లు తాగుతాం.

సర్పంచి గ్రాంట్ ఏమీ రాలేదు : డేగ సుబ్రమణ్యం, సర్పంచి, కొత్తూరు



సర్పంచి గ్రాంట్ ఏమీ రాలేదు. ఈ కారణంగానే బోర్లు మరమ్మతు చేయించలేకపోయాం. ఎంపి గ్రాంట్‌లో ఒక బోరు వేశాం. అది తాగడానికి పనికి రాకపోవడంతో గ్రామంలో తాగునీటి సమస్య నెలకొంది. నిధులొస్తే కదా ఏమైనా చేయడానికి. జలజీవన్ మిషన్ ద్వారా బోరు వేశారు. మంచినీరు రావడంతో రెండు రోజుల్లో పైప్‌లైన్ వేసి గ్రామంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తా.


పైప్‌లైన్ లేకుండా దిష్టిబొమ్మలా ట్యాంక్


సిత్రం
ఎండలకు కుళాయి వద్ద నీరు తాగుతున్న వానరాలు

విశ్రాంతి భవనమా.. కట్టెలదొడ్డా..?

తహశీల్దారు కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద తుడా నిధులతో విశ్రాంతి భవనం ఏర్పాటు చేశారని, ఆ భవనంలో కట్టెలను నింపి తాళాలు వేశారని, భవనంలో ఉన్న కట్టెలను తొలగించి ప్రజలకు ఏర్పాటు చేసిన భవనంను ప్రజలకు దూరం చేయడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో ఎంఆర్ఓ ఆఫీస్ కు అనేక పనులు విషయమై సమస్యల పై వృద్ధులు, వితంతువులు, ప్రజలు, మహిళలు పసి పిల్లలతో ఎండలు తీవ్రంగా ఉండడంతో తహశీల్దారు కార్యాలయం వద్ద చెట్లను కూడా నరికేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దాన్ని వెంటనే ప్రజలకు ఉపయోగపడేలా తాళం తొలగించి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు తహశీల్దారు కార్యాలయం ఎదుట ఎండలు తీవ్రంగా ఉండడంతో తాగునీరు ఏర్పాటు చేయాలని తహశీల్దారుని కోరారు. అనంతరం ఈ సమస్యల పై తహశీల్దారు స్పందిస్తూ పుత్తూరు కమిషనర్ తో ఫోన్ ద్వారా మాట్లాడి ఆ కొయ్యలను వెంటనే తొలగించి ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య, సిపిఎం నాయకులు సుధాకర్, శివకుమార్, వృద్ధులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ఫ్లై ఓవర్‌పై ఎల్ఈడి బల్బులు ఏర్పాటు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక మున్సిపాల్టీ పరిధిలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి పై ఎల్ఈడి బల్బులు శుక్రవారం ఏర్పాటు చేశారు. గతంలో ప్రజల సౌకర్యార్థం మున్సిపాల్టీ ఎల్ఈడి బల్బులను మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అవి కొద్ది రోజుల క్రితం మరమ్మతుకు గురయ్యాయి. స్పందించిన మున్సిపల్ అధికారులు ప్రజల సౌకర్యార్థం వాటి స్థానంలో కొత్త ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేశారు. కొంత మంది ఆకతాయిలు కుండీలలో వున్న దేవగన్నేరు మొక్కలను తస్కరించడం, విరిచి వేస్తున్నారు. పాదచారులు, వాహన చోదకులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు కుండీలలో మొక్కలు ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి ఏర్పాటు చేశారు. ఈ మొక్కలను విరిచివేయవద్దని, ప్రజలు సహకరించి పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చి దిద్దేందుకు తమకు తోడ్పాడాలని ఈ సందర్భంగా కమిషనర్ కోరారు.

టిడిపి అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: నారాయణవనం హరి ఫంక్షన్ హాల్ లో టిడిప కూటమి నేతల క్రియాశీలక సమావేశం సోమవారం నిర్వహించారు. అధికారం దక్కించుకోవడానికి వైసిపిని సమిష్టిగా ఎదుర్కోవాలని పలువురు పిలుపు నిచ్చారు. వైసిపి అధికారం చేపడితే అభివృద్ధి వుండదని, పేదలకు అన్యాయం, **దొరవారిసత్రం:** టిడిపి కూటమి అ్యర్ధి డాక్టర్ నెలవల విజయశ్రీ తమను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండల పరిధిలోని శ్రీ ధనమల్లి కొక్కువారిపల్లి కండ్రిగ, తదితర గ్రామాలలో శుక్రవారం ఆమె పర్యటించారు. విజయశ్రీ గెలుపు దిశగా ఎన్ఆర్ఐ (గుప్త బృందం) హైదరాబాదు నుండి తెలుగు మహిళలు ప్రచారం నిర్వహించారు. హైదరాబాదును అభివృద్ధి చేసినట్టే ప్రస్తుతం రాష్ట్రాన్ని చంద్రబాబు అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, మాజీ ఎంపిపి ఇట్టి గుంట రత్నయ్య, మండల నాయకులు పురుషోత్తం యాదవ్, వంకా సుధాకర్ యాదవ్, సగిలాల రమణయ్య యాదవ్, బట్ట శ్రీనివాసులు యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -రామచంద్రాపురం: తిరుపతి రూరల్ మండలంలో వైసిపికి వరుసగా షాక్'లు ఇస్తున్నారు. వైసిపి నేతలు ఆ పార్టీ విధివిధానాలు నచ్చక చంద్రగిరి నియోజకవర్గం టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై నమ్మకంతో టిడిపిలోకి క్యూ కడుతున్నారు. శుక్రవారం శ్రీనివాసపురం పంచాయతీ వైస్ సర్పంచ్ జే బి సునీల్ చౌదరి, వార్డ్ మెంబర్ మురళి, ఓటేరు పంచాయతీ వార్డ్ మెంబరు మధు, రవి, పవన్ రెడ్డి, లోకేష్, దినేష్ , చంద్ర, సురేష్, చందు చౌదరి, వార్డు సభ్యులు పులివర్తి నాని, చిత్తూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావుల సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులిగోరు మురళి, జేబీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి -తొట్టంబేడు: తొట్టంబేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్ శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వస్తున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ పిఆర్డి తరువాక్కి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -సత్యవేడు: తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో కొనసాగుతున్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ కోరారు. శుక్రవారం కన్నవరం గ్రామంలో ఎంపీడీఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పంచాయతీ ఇన్‌ఛార్జి సెక్రటరీ లీలా మాధవ్ పర్యవేక్షణలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసుకుప్పం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ జబ్బు పడ్డ రోగులు ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవడంలో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని క్షేత్ర స్థాయిలోనే వైద్యం అందించడానికి ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. రోగులకు అవసరమైన 11 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. వైద్య పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ తర్వాత అవసరమైన మందులు ఉచితంగానే పంపిణీ చేస్తున్నామన్నారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా రోగులను పెద్ద ఆసుపత్రికి పంపుతున్నామని తెలిపారు. దాసుకుప్పం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చంద్రన్న ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సురక్ష శిబిరానికి 312 మంది రోగులు హాజరుకాగా ఇందులో మహిళలు 159, పురుషులు 153, విద్యార్థులు 11 మంది, ఆరుగురు గర్భిణులు వున్నారని ఆరోగ్య అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాసుకుప్పం పిహెచ్సి ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, ఫార్మసిస్ట్ భార్గవి,ఏఎన్ఎం ఇంద్రాణి, ఎంఎల్ హెచ్‌పి లైలీన్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

ప్రజాశక్తి -తొట్టంబేడు: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. తొట్టంబేడు మండల స్థాయి అధికారులు, బి ఎల్ వోలు, సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్తు కార్యాలయ ఆవరణ నుండి శుక్రవారం ఈ ర్యాలీ ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం కూడలి వద్ద మానవహారం నిర్వహించి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలంటే పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ చేశారు. అందరూ నిర్భయంగా తమ ఓటు వినియోగించుకోవాలని ఓటు హక్కును వినియోగించుకుని తమ ప్రజా ప్రతి నిధులను ఎన్నుకోవాలని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.



ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న తొట్టంబేడు మండల అధికారులు

గర్భిణులకు పౌష్టిక ఆహారం పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు ప్రభుత్వ ఏరి యా ఆస్పత్రిలో శుక్రవా రం నిర్వహించిన ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో వైద్యులు, గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. జన విజ్ఞాన వేదిక గూడూరు శాఖ ఆధ్వర్యంలో వారికి పౌష్టిక ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన డాక్టర్ హరిప్రసాద్, జన విజ్ఞాన వేదిక గూడూరు శాఖ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ వైద్యులు రాజా పాల్గొన్నారు.

డిజిటల్ పేమెంట్స్ లేకుండా వేల కోట్లు దోపిడీ

- టిడిపి కూటమి అభ్యర్థి పాశం సునీల్ కుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : డిజిటల్ పేమెంట్స్ అమలు చేయకుండా మద్యం దుకాణాల ద్వారా వైఎస్ జగన్మోహన్ రెడ్డి వేల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ విమర్శించారు. గూడూరు టిడిపి కార్యాలయంలో టిడిపి కూటమి నాయకులు శుక్రవారం మీడియా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో దశల వారీగా మద్యాన్ని నిషేధిస్తామని మహిళలకు హామీ ఇచ్చి గెలిచిన తర్వాత వైసిపి ప్రభుత్వం మద్యాన్ని నిషేధించకుండా ప్రభుత్వమే మద్యం దుకాణాలను నడుపుతూ నాసిరకం మద్యం విక్రయిస్తూ డిజిటల్ పేమెంట్స్ లేకుండా వేల కోట్ల రూపాయలను దోచుకుం టున్నారని ఆరోపించారు. వైసీపీ మద్యం పాలసీలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి, అతని అనుచరులకు లాభం చేకూరేలా వ్యవహరించిన ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వాసుదేవరెడ్డిని తొలగించాలని డిమాం డు చేశారు. ఈ సమావేశంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

' టిడిపి గెలిస్తేనే గ్రామాల అభివృద్ధి'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమల నగర్ పంచాయతీలో స్థానిక టిడిపి కమిటీ ఆధ్వర్యంలో పులివర్తి నాని గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పులివర్తి నాని ఎమ్మెల్యేగా గెలుపొందితే తిరుమల నగర్ గ్రామపంచాయతీ అభివృద్ధి బాటలో నడిపిస్తారని, ప్రజలు నాని అభ్యర్థిత్వాన్ని బలపరచాలని అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి చెన్నరాయప్ప, కమిటీ నాయకులు స్థానిక ప్రజలకు కరపత్రాలు పంచుతూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి సెట్టిపల్లె పంచాయతీ అధ్యక్షులు ఈశ్వరయ్య, నాయకులు కృష్ణయ్య, పట్టాభి, జ్యోతికృష్ణ, గంగా, ప్రభాకర్, రాంజీ, ధాము, మధు, జనసేన నాయకులు నవీన్, కిషోర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

హిమశైలకు డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ ఫార్మసీ పరిశోధన విద్యార్థిని ఎం హిమ శైలకి విశ్వవిద్యాలయం అధికారులు డాక్టరేట్ ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయ ఫార్మసీ ఆచార్యులు సంక్రాణి ఠాకూర్ మార్గదర్శకత్వంలో 'స్టడీస్ ఆన్ ప్రొటెక్టివ్ రోల్ ఆఫ్ సెలెక్టెడ్ ఇండియన్ స్పైసెస్ ఇన్ సెరిబ్రల్ కిస్కీమియా రీపర్ఫ్యుసిన్ ఇంజురీ' అనే అంశం పై ఆమెకు డాక్టరేట్ లభించిందని యూనివర్సిటీ డీన్ ఆఫ్ ఎక్జమినేషన్స్ డాక్టర్ జీవన జ్యోతి పేర్కొన్నారు. ఎం హిమశైలకి డాక్టరేట్ లభించడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

ఉమ్మడి ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: కెవిబిపురం మండలంలోని సాయిబాబా గుడి వద్ద శుక్రవారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు రామంజుల నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనేటి ఆదిమూలంకు ప్రతి గ్రామంలో మంచి పేరు వుందని, ఆదిమూలం సేవలను వైసిపి నాయకులు గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వ్యక్తిని అందరూ కలిసి కట్టుగా గెలిపించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కెవిబిపురం మండలంలో కొత్తగా టిడిపిలో 30 మంది కోనేటి ఆదిమూలం సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో గోపినాథ్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సురేష్ రెడ్డి, అంజూరు పార్టీ అధ్యక్షుడు గోపిరెడ్డి, మాజీ సర్పంచ్ ముఖేష్ రెడ్డి, కుమార్ రెడ్డి, శివయ్య మహిళా అధ్యక్షురాలు పావని, టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : టిడిపి అధికారంలోకి వస్తేనే గ్రామీణ ప్రాంతాలకు సౌకర్యాలు పొందవచ్చని పుత్తూరు రూరల్ టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి గంజి మాధవయ్య పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలం రామ సముద్రం గ్రామపంచాయతీ ఆది ఆంధ్రవాడలో నగరి నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ తరపున శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చేస్తు అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం ఆది ఆంధ్ర వాడ వాసులు కోటి, శంకర్, లోకేష్, సాయి, శ్రీరాములు, వెంకటేష్, రామూర్తి, జగదీష్, ఢిల్లీబాబు, రవి, నరేంద్ర, పాల్గున, వెంకటాద్రి పాల్గొన్నారు.

బీమాలపై అవగాహన

ప్రజాశక్తి -కోట: వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ(ఆర్థిక అక్షరాస్యత కేంద్రం) ఆధ్వర్యంలో ఆ సంస్థ కోట మండల కౌన్సిలర్ గోవిందు కిరణ్ కుమార్ పలు బీమా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం కోట మండలం కోటలో ఉపాధి హామీ లో పనులు నిర్వహిస్తున్న కూలీలకు కౌన్సిలర్ కిరణ్ కుమార్ బీమా పథకాలను వివరించారు. ప్రతి ఒక్కరూ సురక్ష బీమా యోజన వార్షిక ప్రీమియం 20 రూపాయలు చెల్లించి ప్రమాద బీమా చేసుకుంటే రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుందని, జీవనజ్యోతి బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం 436 రూపాయలకు రెండు లక్షల రూపాయల జీవిత బీమా లభిస్తుందని, అటల్ పెన్షన్ యోజన పథకం అతి తక్కువ పెట్టుబడి వృద్ధాప్యంలో అధిక ప్రయోజనాలు లభిస్తాయని, సంస్థ కోట మండల కౌన్సిలర్ కిరణ్ తెలిపారు. డబ్బులు ఎలా వాడుకోవాలి? ఎలా ఖర్చు పెట్టాలి, డబ్బును ఎలా పొదుపు చేసుకోవాలి? అనే అంశాలపై అవగాహన కలిగించారు.

ఎన్నికలకు విఘాతం కలిగిస్తే 'బైండోవర్'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తుందని శ్రీకాళహస్తి డిఎస్పి ఉమామహేశ్వర్ రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎన్నికలు సజావుగా సాగించుకుగాను పాత నేరస్తులను, నేర చరిత్ర ఉన్న వ్యక్తులను, రౌడీ షీటర్లను, గత ఎన్నికల్లో అల్లర్లకు పాల్పడి కేసులు నమోదైన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకుంటున్నట్లు వివరించారు. బైండోవర్ కేసుల నమోదులో 'అధికార పక్షమా.. ప్రతిపక్షమా..?' అనే తేడా లేకుండా పోలీస్ శాఖ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందన్నారు.

ధైర్యంగా ఓటేయాలి

- ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ఎన్నికల విధులకు గైర్హాజరైతే వేటు తప్పదు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షన్మోహన్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఓటర్లు ధైర్యంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ చిత్తూరు రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు, డిఆర్ఓ బి.పుల్లయ్య, పూతలపట్టు ఆర్ఓ చిన్నయ్య, చిత్తూరు ఏఆర్ఓ డాక్టర్ జె.అరుణలతో కలసి 2024 ఎలక్షన్స్‌కు సంబంధించి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 13 పోలింగ్ రోజున ఓటర్లు ధైర్యంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల విధులకు డ్యూటీ వేసిన 12 వేల మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కలిగించడం జరిగిందని తెలిపారు. పిఓ, ఏపిఓ, ఓపిఓలకు ర్యాండమైజేషన్ అయ్యిన తర్వాత వారికి ఏ నియోజకవర్గం కేటాయించడం జరుగుతుందని, వీరికి

మే 03వ తేది నుండి రెండో విడత పిఓలు, ఏపిఓలు, ఇతర పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు సంబందించిన నియోజకవర్గాలలో సంబందించిన ఆర్ఓల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించే సమయంలో పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుటకు 7నియోజకవర్గాలతో పాటుగా చిత్తూరు పార్లమెంట్‌కు సంబంధించి నియోజకవర్గాల వారికి బాక్స్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వారు అక్కడే పోస్టల్ బ్యాలెట్‌తో ఓటు హక్కును వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు డ్యూటీలు వేసిన సిబ్బంది గైర్హాజరైతే వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు, 85సంవత్సరాల పైబడ్డ వారు ఇంటి వద్ద నుండి ఓటు హక్కును వినియోగించు కొనడానికి ఈ నెల 21 నుండి 23 వరకు బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి వారి ఇష్టాఇష్టాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సాధ్యమైనంత వరకు పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకొనెల చర్యలు తీసుకుంటామని, పూర్తిగా బెడ్‌పై ఉన్న వారు, నడవలేని వారికి ఇంటి నుండి ఓటు వేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ పార్టీలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసుకొనుటకు ఎలాంటి పర్మిషన్ లేదని, కానీ ముందస్తుగా సంబంధిత ఎస్‌హెచ్‌ఓకు సమాచారం


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

తెలియజేయాలన్నారు. ఎందుకంటే పలు రాజకీయ పార్టీలు ఒకేసారి ఇంటింటికి వెళ్లడం, ఒకే వీధిలో ప్రచారం నిర్వహించుకునే సమయంలో ఇబ్బందులు జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి, పోలీసు బందోబస్తుని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రచారాలకు సమావేశాలకు అనుమతులు తీసుకోవడం జరుగుతుందని, కానీ మైక్ సిస్టంకు, కరపత్రాల పంపిణీకి, పార్టీలు పంపిణీ చేసే ఫుడ్ ప్యాకెట్లు, త్రాగునీటి బాటిల్ పై సంబంధిత పార్టీల గుర్తులు ఉండకూడదని తెలిపారు. ఏ కార్యక్రమం అయిన నిర్వహించుటకు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. మే డే రోజున నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి తప్పనిసరిగా వారు ఏ కార్యక్రమాలు నిర్వహిస్తారు వాటికి సంబంధించి ముందుగానే పర్మిషన్ తీసుకోవాలన్నారు. ప్రవేటు గహాలకు పార్టీలకు సంబంధించి గుర్తులు స్టిక్కర్స్ ,గోడలకు ఉన్న రంగులకు పర్మిషన్ అవసరం లేదని, కానీ పెద్ద పెద్ద ఫ్లెక్సీలు పార్టీలు గుర్తులు ఉంటే వాటికి సంబందించిన ఆర్ ఓ నుండి తప్పని సరిగా పర్మిషన్ తీసు కోవాలన్నారు. ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, 18 నుండి 25 వరకు నామినేషన్ల ప్రక్రియ ఉంటుందని,నామినేషన్లు వేసే అభ్యర్థి ఇంటి నుండి బయలు దేరి నపటి నుండి ఖర్చులు అభ్యర్థి ఖాతాకు జమచేయడం జరుగుతుందన్నారు. సి విజిల్ యాప్ ద్వారా 368 ఫిర్యాదులు రావడం జరిగిందని, 5650 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి రోడ్‌షో.. ప్రచారం




ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: గంగాధరనెల్లూరు మండలం వేపంజేరి, చిన్నవేపంజేరి పంచాయతీల్లోని పలు గ్రామాల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. శుక్రవారం ఈసందర్భంగా కృపాలక్ష్మి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేయుచున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత, వైస్ ఎంపీపీ హరిబాబు, వైసీపీ మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, నాయకులు రామచంద్రారెడ్డి, సురేందర్ రెడ్డి, వరదరాజుల రెడ్డి, వెంకట్ రెడ్డి, హేమ శేఖర్ రెడ్డి , వెంకటేష్ రెడ్డి, పాల్గొన్నారు.

విలువ లేని చోట ఉండలేకపోయా

పూతలపట్టు ఎంఎల్ఏ ఎంఎస్ బాబు

కాంగ్రెస్ నుండీ పోటీ చేస్తా

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: తనకు విలువ లేని వైకాపాలో ఉండలేక పార్టీని వీడాల్సి వచ్చిందని పూతలపట్టు ఎంఎల్ఏ ఎంఎస్ బాబు అన్నారు. శుక్రవారం స్థానిక రెడ్డిగుంట వద్ద ఉన్న వైకాపా కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసినా వైకాపా తనకు ప్రాధాన్యత ఇవ్వలని టికెట్ ఇవ్వనందుకు తాను బాధపడలేదని విలువ ఇవ్వకుండా అవమాన పర్చడం వల్లే కాంగ్రెస్ పార్టీలో చేరిన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండీ పూతపట్టు ఎంఎల్ఏగా పోటీ చేయనున్నట్లు తెలిపారు. తన కుటుంబం మొదటి నుండీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకుంటుందన్నారు. ఈనెల 15వతేది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చిత్తూరు నుండీ బంగారుపాళ్యం మీదుగా పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. పూతలపట్టునియోజకవర్గంలో అనేక అభివృద్ధికార్యాక్రమాలతో పాటు కాణిపాకం ఆలయ అభివృద్ధి కోసం తాను ఎంతో కృషి చేసిన్నట్లు తెలిపారు. వైకాపా, ఇతర పార్టీల నుండీ కాంగ్రెస్‌కు పూతపట్టు నియోజకవర్గంలో భారీ చేర్చేందుకు అనేక మంది సుముఖత చూపుతున్నట్లు చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మహిళా నాయకులు రాణియాదవ్, విక్టోరియాలతో పాటు పలువురు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎస్ బాబు

'అక్రమ సంపాదనతో వైసీపీ అరాచకాలు చేస్తోంది'

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: అక్రమ సంపాదనతో వైసీపీ నేత విజయానంద రెడ్డి అరాచకాలకు పాల్పడుతున్నాడని మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, మాజీ మేయర్ కటారి హేమలత, మైనారిటీ నేతలు అబుల్ హుసేన్, ఆత్తు బాయ్, నౌషాద్, జనసేన నేత అరీఫ్ లు దుయ్యబట్టారు. ఈ మేరకు శుక్రవారం గురజాల జగన్మోహన్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పర్వదినాన ఈద్గాలో రాజకీయ ప్రసంగం చేయడం సిగ్గు చేటన్నారు. ముస్లిమ్ లు బిర్యానీ తింటారు, గడ్డి తినరని వారి మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఈద్గాలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చాలా చేశారని, విజయానందరెడ్డి కూడా అనేక రకాల పథకాలకు సొంత డబ్బులు అందజేసానని చెప్పడం మసీదుల్లో కూడా రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. చిత్తూరు నగరంలో లాటరీ టిక్కెట్లు, గంజాయి, మత్తు పదార్థాలు వ్యాపారాల్లో విజయానంద రెడ్డి అనుచరులు చేస్తున్నారని గురజాల ఆరోపించారు. ఇప్పటికైనా పోలీసులు కళ్ళు తెరిచి అక్రమ వ్యాపారాలను అడ్డుకోవాలని కోరారు. టిడిపి హలాల్....వైసీపీ హరామ్ అంటూ మైనారిటీలు నినాదాలు చేశారు . ఈ కార్యక్రమంలో మైనారిటీ నేతలు జాఫర్, షరీఫ్, జిలానీ ఆన్సర్, మహబూబ్ బాషా, మున్నా, షేరు, నవా, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న గురజాల

చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ గుడిపాల మండలం పానాటూరు, అనుపు, పల్లూరు, కొత్తపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ప్రచారానికి విచ్చేసిన గురజాలకు అడుగడుగునా పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నేతలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో గురజాల ఇంటింటికి వెళ్లి సూపర్ 6 పథకాలు, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే అభివద్ధి పథకాలను వివరిస్తూ, ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా దగ్గుమల్ల


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గురజాల జగన్మోహన్

ప్రసాదరావుకు ఓట్లేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, మాజీ ఎమ్మెల్యే అర్ గాంధీ, మాజీ ఎంపీపీలు దీపశ్రీ, నాగరాజు యాదవ్, నేతలు చందు, నిత్యానంద తదితరులు పాల్గొన్నారు.

గురజాలను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం..

చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు కాపులందరు కషి చేస్తామని కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఆరేటి ప్రకాష్, కన్వీనర్ వాసిరెడ్డి యేసుదాస్ లు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం గురజాల జగన్మోహన్ ను బీవీ రెడ్డి కాలనీలో ఆయన నివాసంలో కలిసి కాపుల మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ కు 10వేల కోట్లు నిధులు కేటాయిస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చిన జగన్, దానిని అమలు చేయలేదన్నారు. కనీసం కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల అభివద్ధికి జగన్ మోహన్ రెడ్డి చేసినదేమీ లేదని విమర్శించారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రమంతటా పర్యటించి ఉమ్మడి అభ్యర్థులకు ఓట్లు వేయాలని ప్రచారం చేస్తామని చెప్పారు. రానున్నది కూటమి ప్రభుత్వమేనని, అందరి సంక్షేమానికి పెద్దపీట వేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు, తిరుపతి, ప్రకాశం జిల్లాల బలిజ జేఏసీ అధ్యక్షులు రామూర్తి, బండ్ల లక్ష్మీపతి, ఆకుపాటి వెంకటేష్, నేతలు మాధవరావులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ లబ్ధి'

ప్రజాశక్తి-రామకుప్పం: టిడిపి అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రామకుప్పం, పల్లికుప్పం గ్రామాల్లో శంఖారావం కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి టిడిపి పాలనలో రంజాన్ తోఫా, షాదీ ముబారక్ తోఫా, మైనార్టీలకు బ్యాంకు రుణాలు, కుట్టు మిషన్లు, షాది మహల్ అభివృద్ధి తదితర అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. వైసీపీ పాలనలో ముస్లిం మైనార్టీలకు ఎటువంటి మేలు జరగక పోగా, వారికి రక్షణ లేక పోయిందన్నారు. ముస్లింలలో వైసీపీ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉండటంతో, వైసీపీ నేతలు టీడీపీ బీజేపీ తో పొత్తు పెట్టుకోవడం పై రాద్ధాంతం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో ఎన్డీయే కూటమి లో ఉన్న టీడీపీ ప్రభుత్వం ముస్లింలకు అండగా ఉంటూ ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందన్నరు. వైసీపీ అధికారంలోకి రాగానే అవన్నీ రద్దయ్యాయన్నారు. ముస్లింలు తిరిగి ఆర్థికంగా ఎదగాలంటే రానున్న ఎన్నికల్లో టీడీపీ కి అండగా నిలవాలన్నారు. కుప్పంలో చంద్రబాబు కు భారీ మెజారిటీతో విజయం అందించాలని కోరారు. సీతాపతి ,సలాం సాబ్, నందా రెడ్డి, సుబ్రి, అప్పాలా, మురళి, సురేష్, మునిరత్నం, నారాయణ స్వామి, బాలాజీ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అబద్ధపు హామీలతో మోసగించారు: థామస్



ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: గత ఎన్నికల ప్రచారంలో ఓట్లను దండుకోవడానికి ప్రజల్ని అబద్ధపు హామీలతో మోసగించిన జగన్ రెడ్డి మళ్ళీ ఏవిధంగా ప్రజల్లోకి వస్తున్నారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ప్రశ్నించారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలుపై, అదేవిధంగా ఎన్నికల ప్రచారాన్ని కలిజవేడు పంచాయతీలో శుక్రవారం నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్ళి థామస్ ప్రచారం చేసి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కలిజవేడు సర్పంచ్ నీలావతి, టిడిపి మండల అధ్యక్షుడు స్వామిదాస్, ఉప సర్పంచ్ రామ్మూర్తి రెడ్డి, నేతలు రాజారత్నం నాయుడు, ప్రభాకర్ నాయుడు, ప్రకాష్ నాయుడు, కరుణాకర్ ఆచ్చారి, గోవిందా నాయుడు, డిల్లీ నాయుడు, శ్రీధర్ యాదవ్, దేవ సుందరం, వెంకటేష్, జ్యోతి యాదవ్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ రెడ్డి, బిజెపి నాయకులు మణి వర్మ, రాజేంద్ర, పాల్గొన్నారు.

టిడిపిలోనే బిసిలకు పెద్ద పీట: పులివర్తి సుధారెడ్డ

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: టిడిపిలోనే బీసీలకు పెద్దపీట వేశారని, చంద్రబాబు నాయుడు బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేశారని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు. మండలంలోని పదిపుట్లబైలు, మద్దినాయనపల్లి పంచాయతీలలో శుక్రవారం 'జయహో బీసీ సదస్సును ఆధ్వర్యంలో స్థానిక నాయకుల సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ కూటమి నాయకులు హాజరయ్యారు. టిడిపిలో చంద్రబాబు నాయుడు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. పులివర్తి నానిని గెలిపిస్తే దామలచెరువులో మహిళల కోసం గార్మెంట్ ఫ్యాక్టరీ తీసుకువస్తారన్నారు. నేంద్రగుంట,పెనుమూరు డబుల్ రోడ్డు, దామలచెరువు రోడ్డు మరమ్మతులు, మ్యాంగో నగర్ లో రైతుల విశ్రాంతి కోసం నివాస సముదాయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.